
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 18, డిసెంబర్ 2024 16 పేజీలు





# వైద్యులు మెరుగైన సేవలు అందించాలి

డాక్టర్లు, సిబ్బంది పెట్టిన సెలవులపై కలెక్టర్ ఆగ్రహం

16లో...



## లగచర్ల రైతులపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు

# చిగురించిన.. ఆశలు

## డివిజన్ ఏర్పాటుకు గళం విప్పిన ఎమ్మెల్యేలు


దశాబ్దాల నుంచి నలిగి పోతున్న రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటుకు సాక్షాత్తు శీతాకాలపు అసెంబ్లీ సమావేశాల వేదికగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామ్యేలు గళం విప్పారు. ఆలేరు మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలంటూ ఈ సమస్యను పరిష్కరించాలని ఆలేరు నియోజకవర్గ ప్రజలు అనేక ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతో నియోజకవర్గ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

- సానుకూలత వ్యక్తం చేసిన రెవెన్యూశాఖ మంత్రి
- నెరవేరనున్న చిరకాల స్వప్నం

భువనగిరి, ప్రభాతవార్త :

ఆలేరు నియోజకవర్గం పరిధిలోని రాజాపేట మండలం రఘునాధపల్లి కేంద్రంగా నూతన మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు యేండ్ల తరబడి నుంచి ఉద్యమ పోరాటం ఆందోళన కార్యక్రమాలను దశల వారీగా శాంతియుత వాతావరణంలో చేపట్టిన అక్కడి ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరకపోవడంతో కొంత నిస్సాయతకు గురవుతున్నారని ప్రజాపాలనలో భాగంగా ఆలేరు మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్



2 లో..

# వణికిస్తున్న.. చలి



## తగ్గిన ఉష్ణోగ్రతలు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

చలి తీవ్రత పెరిగింది. జనం ఇళ్ళ నుండి బయటికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రంగా ఉంటుంది. ఆ తర్వాత కూడా ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటంతో జనం చలికి వనికి పోతున్నారు. గత నాలుగు రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. రాత్రి, ఉదయం వేళల్లో తీవ్రమైన చలి గాలులు వీస్తున్నాయి. ఈ గాలులకు జనం జలుబు, జ్వరాల బారిన పడుతున్నారు. వైద్యశాఖ అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. జనవరిలో మరింత తీవ్రమైన చలి ఉండనుంది. చలి తీవ్రతకు సాయంత్రం 6లోపే ఇళ్లకు చేరుతున్నారు. తిరిగి ఉదయం 10 గంటల తర్వాతే బయటకు వెళ్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత జాగ్రత్తలు చేపట్టారు. షట్టర్లు, మంకీ క్యాపలు, చలిని తట్టుకునేందుకు ఉపయోగించే వస్తువులకు గిరాకీ పెరిగింది.

సీజన్ కావడంతో వ్యాపారస్తులు ధరలు కూడా పెంచారు. అయినప్పటికీ కొనుగోలు చేయడంలో జనము వెనుకంజ వేయడం లేదు. అవసరం కావడంతో తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చలి ప్రజలను వణికిస్తుంది. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. శ్వాస కోస వ్యాధిగ్రస్తులు ఇళ్ళకే పరిమితమయ్యారు. ఆస్తమా ఉన్నవాళ్ల పరిస్థితి మరింత అద్వాన్నంగా తయారయింది. సూర్యాపేట జిల్లాలో వారం రోజులుగా ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే అత్యంత తక్కువగా నమోదు అయ్యాయి. తిరుమలగిరిలో అత్యంత తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు

- ఇళ్ల నుండి బయటికి వెళ్లలేని పరిస్థితి
- చలి మంటలు వేసుకుంటున్న జనం
- జలుబు, జ్వరాల బారిన పడుతున్న ప్రజలు
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యాధికారులు

2 లో..



# వణికిస్తున్న చలి

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. జిల్లాలో కనిష్టంగా 20.2 డిగ్రీల సెల్సియస్, గరిష్టంగా 30.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. సోమవారము కనిష్టంగా 17.0 డిగ్రీలు, గరిష్టంగా 30.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. ఒక్కసారిగా మూడు నుంచి నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గడంతో చలి తీవ్రమవుతుంది. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామాలు ఉన్నాయి. చివేముల మండలం, తిరుమలగిరిలో ఉష్ణోగ్రతలు అతి తక్కువగా నమోదు అయ్యాయి. 18.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయినట్లు అధికారులు పేర్కొన్నారు. పెన్పాడు మండలం చీదెళ్ళ గ్రామంలో 18.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది . తిరుమలగిరి మండలంలో 25.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయింది. అతి తక్కువ ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. ముందు ముందు చలి మరింత పెరగనున్నందున ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. చల్లని పదార్థాలను, శీతల పానీయాలను తాగడం బంద్ చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, వృద్దులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చెవులకు తలకు చలి తగలకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు. గ్లౌజులు, కాళ్లకు బూట్లు వేసుకుంటున్నారు. రోజువారి పనులు కూడా తొందరగా ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే చలి తీవ్రత పరిస్థితి అర్థం అవుతుంది. విద్యాసంస్థల్లో తరగతి గదుల్లో పిల్లలు చలికి కూర్చోలేని పరిస్థితి. ఆరుబయట ఎండలో కూర్చోబెట్టి విద్యాబోధన చేయాల్సి వస్తుంది. ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చెట్ల కింద ఆరుబయట కూర్చోక తప్పడం లేదు. విద్యార్థులు కూడా చలికి ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# చిగురించిన ఆశలు

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు రఘునాథపురం గ్రామాన్ని నూతన మండ లకేంద్రంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీనికి స్పందించి రెవెన్యూ శాఖ మంత్రి ప్రభుత్వం పరిశీలన చేస్తుందని సానుకూలంగా స్పందించారు. మోత్కూరు పాత తాలుకా పరిధిలోని అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటూ గత మూడేండ్లుగా స్థానిక బీసీ రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల సహాయంతో ఆందోళన కార్యక్రమాలను రోజు రోజుకు ఉధృతం చేస్తున్న తరుణంలో మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే మందుల సామ్యేలు మోత్కూర్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళారు. అటు ఆలేరు, ఇటు మోత్కూరు మండల కేంద్రాల్లో రెవెన్యూ కేంద్రాలను ఏర్పాటు చేయాలంటూ అనేక పోరాటాలు చేస్తున్నా నేతలు మారుతున్నా ... స్థానిక ప్రజల తలరాతలు మారడం లేదంటూ రెవెన్యూ డివిజన్‌ల పోరాట సమితి ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఇచ్చిన హామీ నెరవేరకపోవడంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ ప్రాంతాల్లో రెవెన్యూ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ స్థానికులు చేసిన అభ్యర్థనల మేరకు ఆలేరు, తుంగతుర్తి ఎమ్మెల్యేలు స్థానిక ప్రజల ఆకాంక్షల మేరకు రెవెన్యూ డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా తమ వాణి వినిపించడంతో డివిజన్ కేంద్రాల ఏర్పాటు అడుగులు ముందుకు పడుతున్నాయని ఈ ప్రాంత ప్రజల ఆశలు చిగురించాయి. ఇదే అసెంబ్లీ వేదికగా రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంగా నూతన మండలంగా ఏర్పడుతుందని, తమ చిరకాల స్వప్నం నెరవేరుతుందన్న గంపెడాశలతో స్థానిక ప్రజానీకం వేచిచూస్తున్నారు. చట్టసభల్లోనే రెవెన్యూ నూతన డివిజన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు రఘునాథపల్లి గ్రామం మండల కేంద్రంగా ఆవిర్భవించేందుకు మంగళవారం అసెంబ్లీ సాక్షిగా తమ వాణి వినిపించిన ఎమ్మెల్యేలు, అదే ఊపు, ఉత్సాహంతో రెవెన్యూ శాఖ మంత్రితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో పట్టువదలని విక్రమార్కుల్లా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు చిరకాల స్వప్నాలను నెరవేరుతాయని ఆశిస్తున్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి

## హనుమద్గాయత్రి యజ్ఞానికి అనుమతినివ్వాలి ..

## కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రం అందజేత



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని గ్రామ కంఠం భూమిలో కూరగాయ అంగడి నిర్వహించే స్థలంలో హనుమద్గాయత్రీ యజ్ఞం నిర్వహించుకోడానికి అనుమతి నివ్వాలని కోరుతూ మండల ఆంజనేయ స్వాములు, భక్తులు, ప్రజల తరపునమంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లకు వినతిపత్రాన్ని అందించారు భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీకి చెందిన గ్రామ కంఠం భూమిలో 70-80 సంవత్సరాలుగా మండల ప్రజలందరూ అన్ని రకాల రాజకీయ , సాంస్కృతిక, దైవ కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. గ్రామపంచాయితీ అధీనంలో పశువుల సంత, కూరగాయల సంత కూడా అక్కడే నిర్వహిస్తున్నట్లు అధికారులకు వివరించాచి పేర్కొన్నారు.ఈ సందర్భంగా నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ కోర్టు తీర్పు కాపీలు, గ్రామ పంచాయితీ తీర్మానాలు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పంచనామా రిపోర్టులన్నీ జిల్లా అధికారులకు సమర్పించామని తెలిపారు. వీలైనంత తొందరగా సమస్యను సామరస్యంగా పరిష్కరించి ప్రభుత్వ భూమి కాపాడాలని విన్నవించారు.అనుమతిని నిరాకరించడంపట్ల గ్రామ ప్రజల అసహనాన్ని , సోమవారం జరిగిన నిరసనలు వారికి వివరించారు.యజ్ఞానికి అనుమతించాలని కోరుతూ పట్టణ కేంద్రంలోని వ్యాపారస ముదాయాలకు చెందిన యజమానులు మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు స్వచ్ఛందంగా బంద్ ప్రకటించారని వారు వివరించారు.కార్యక్రమంలో బిజెవైఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పజ్జూరు వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కొరివి శంకర్, నాయకులు మేడబోయిన శ్రీనివాస్, నడింపల్లి శ్రవణ్ కుమార్, వడ్డెగోని రామలింగం, నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు కన్నెబోయిన నరసింహ, బానాల భాస్కర్ రెడ్డి, పుల్లెంల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు స్పందించకుంటే ఆందోళనలు తప్పవు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



గ్రామపంచాయితీకి సంబంధించిన ప్రభుత్వ భూమి అంగడి స్థలాన్ని మసీదుకు సంబంధించిన వక్ఫ్ బోర్డు వారు తమ భూమి అంటూ క్లైమ్ చేసి కబ్జాకోసం ప్రయత్నం చేయడాన్ని రాష్ట్రీయ శివాజీ సేనా తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీనివాసాచారి అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా ఆ స్థలంలో మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే సంత, ఇప్పటివరకూ నిర్వహిస్తూ ఉంటే ,వక్ఫ్ బోర్డు వద్ద ఎటువంటి స్పష్టమైన ఆధారాలు లేనప్పటికీ గుడ్డిగా ఆ స్థలాన్ని వక్ఫ్‌బోర్డు మాది అని వాదిస్తూ మత ఘర్షణలు చెయ్యడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.అన్ని ఆధారాలు పక్కాగా ఉన్నా, కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ ఎందుకు అధికారులు ఈ విషయంలో మౌనం ఎందుకు వహిస్తున్నారోనని ఆయన ప్రశ్నించారు.సమస్య తీవ్రతరం కాకముందే అధికారులు వెంటనే స్పందించి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏళ్ళుగా ఆ స్థలంలో అయ్యప్ప మాలాధరులు, హనుమాన్ మాలాధారులు యజ్ఞాలు, అన్నదాన కార్యక్రమాలు శాంతియుతంగా చేస్తూ వస్తున్నా వారిని ఎందుకు అడ్డుకోవాల్సి వచ్చిందని ఆయన ఘాటుగా అడిగారు.ఈ రాజకీయ నాయకులు హిందువుల ఓట్లతో గెలిచి గద్దెక్కి ఈ రోజు మౌనం వహిస్తూ తెర వెనుక మైనార్టీలకు మద్దతు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు.ఇటువంటి వారికి భవిష్యత్తులో హిందూ సమాజం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు.ఇది ఇలాగే కొనసాగితే మండల ప్రజలను జిల్లా ప్రజలను జాగృతం చేసి ఉద్యమిస్తామే తప్ప మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఆ స్థలాన్ని ఎట్టి పరిస్థితిలో వదుకునే ప్రసక్తే లేదని , అధికారులు స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి గ్రామపంచాయితీ అధికారులకు సంబంధిత అధికారులకు లీగల్ నోటీసులు కూడా పంపించి చట్టపరమైన చర్యలకు సిద్ధపడతామని హెచ్చరించారు.గ్రామపంచాయితీ కార్యదర్శి తమ విధులు నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న వేముల పుష్ప

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యఓఉడు మెరుగు సత్తయ్య తన నివాసంలో నిర్వహించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ మల్లన్న పండు కార్యక్రమానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప,మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్యతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

గ్రామ పంచాయితీ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కార్మికుల జీతాలు ఇవ్వకుండా కార్మికులను నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపంగి దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం మడలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన అన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 17:



లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిని జైల్లో నిర్బంధించిన కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదేశానుసారం మంగళవారం అనుముల మండల టిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనుముల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తిరుమలగిరి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, హాలియా పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, చాపల సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి ఉర్లకొండ వెంకటయ్య, ఉడుతూరి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, చేగుంట కృష్ణయ్య, అనుముల ఏడుకొండలు, సురభి రాంబాబు, ఆవుల సైదులు, హుస్సేన్, సైదాచారి, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలి

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 17:



మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన తిరుమలగిరి సాగర్ మండల బీఆర్ఎస్ శ్రేణులు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆదేశాను సారం తిరుమలగిరి సాగర్ మండల ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మండలం లోని కొంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల రైతు విభాగం అధ్యక్షులు పగడాల పెద్దిరాజు యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీను ముదిరాజ్ వీరబోయిన మల్లి కార్జున్ యూత్ నాయకులు పల్లె నరేష్ కోమల్ల బుచ్చిబాబు ఇరిగి రవి పల్లె శ్రవణ్ మహేష్ నాగరాజు బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు..

# ఇన్చార్జి తహసిల్దారుగా రామకృష్ణారెడ్డి

నడిగూడెం , డిసెంబర్ 17, ప్రభాతవార్త



నడిగూడెం మండల ఇన్చార్జి తహసిల్దారుగా రామకృష్ణారెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన తహసిల్దార్ సెలవులపై వెళ్లగా కోదాడ రెవిన్యూ డివిజనల్ కార్యా లయంలో డిఏఓ గా పనిచేస్తున్న రామకృష్ణారెడ్డి ఇన్చార్జి తాసిల్దార్ గా మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమండల అభివృద్ధికికృషి చేస్తానని అని తెలిపారు.

# రైతులపై కేసులు ఎత్తివేయాలి

నడిగూడెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త

లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తు వేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించటం. సరికాదాన్నారు.రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ నాయకులు అనంతుల మహేష్ గౌడ్ ,



బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొల్లం శ్రీనివాస్,శే జలీల్ , దున్న ప్రవీణ్ దున్న రవి ,బుడేసాహెబ్.గోలి వెంకన్న. శ్రీరాముల శేషు.రాజుల కృష్ణమూర్తి,యూత్ నాయకులు గునగుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ముందస్తు అరెస్టు

నడిగూడెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే బహిరంగ సభకు వెళ్తున్న మండలంలోని పలువురు గ్రామపంచాయతీ కార్మికులను మంగళవారము ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాలకులు వారి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తుండడంతో ఆందోళనకు దిగారని అన్నారు. అరెస్టులు సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గ్రామపంచాయతీ కార్మికులు చిమట నాగరాజు, వీరస్వామి, వెంకన్న, నాగభూషణం, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

కోదాడ , డిసెంబర్ 17, ప్రభాతవార్త :



స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో ఈనెల 19,20 తేదీలలో జరిగే సూర్యాపేట జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ తెలిపారు. మంగళవారం సిసి రెడ్డి పాఠశాల ఆడిటోరియంలో ఎంఈఓ లు, జిహెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకుల తో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు 23 కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించి సైన్స్ ఫెయిర్ విజయవంతానికి కృషి చేయా లన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి లాం దేవరాజ్,కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్,సూర్యాపేట మండల విద్యాధికారి ఎస్ శ్రీనివాసరావు,వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఒక మంచి పుస్తకం జీవితాన్ని మార్చివేస్తుంది

కోదాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త:



ఒక మంచి పుస్తకం మనిషి జీవితాన్ని మార్చి వేస్తుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్ పేర్కొన్నారు స్థానిక కె .ఆర్. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో "సృజనకు పునాది పుస్తకాలు" అనే అంశంపై మంగళవారం విద్యార్థులకు నిర్వహించిన సెమినార్ లో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఒక మంచి పుస్తకం జీవితాన్ని మార్చేస్తుందన్నారు. సమాజ లోతుపాతుల్ని విశ్లేషించి శాస్త్రీయ దృక్పథాన్ని అందించే ఒక పుస్తకం దేశం యొక్క దశ, దిశను కూడా మార్చి వేస్తుందని తెలిపారు. దేశంలోని అట్టడుగు వర్గాల జాతుల విముక్తిని అంబేద్కర్ తన జ్ఞానంతోనే విముక్తి చేశారని తెలిపారు. పుస్తకాలు చదువుకున్న నాయకుడు తన దేశానికి ఆలోచనలతో వ్యవస్థను శక్తివంతంగా తీర్చిదిద్దుతారని తెలిపారు .సమాజంలోని సర్వ రుగ్మతలను పారద్రోల గల శక్తి సామర్థ్యాలు పుస్తకాలకు ఉందన్నారు. సమాజ నిర్మాణానికి పుస్తకాలు పనిముట్లుగా ఉపయోగపడతాయని జూలూరు విశ్లేషించారు. అందరూ నిరంతర అధ్యయనం చేయడం వల్ల మంచి ఫలితాలు సాధించి, జీవితంలో స్థిర పడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.లక్ష్మయ్య, ఆర్.పిచ్చిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, జి.యాదగిరి,వి. బల భీమారావు, జి.నాగరాజు, యం.ప్రభాకర్ రెడ్డి, ఆర్.రమేష్, పి.రాజేష్, ఎం.రత్న కుమారి, బి. రమేష్ బాబు, జి. వెంకన్న, పి .తిరుమల,యస్.గోపికృష్ణ, ఎం .చంద్రశేఖర్, యస్. కె.ముస్తఫా, ఇ . సైదులు, యస్.కె.ఆరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# తుది జాబితా నోటీస్ బోర్డ్ లో ప్రచారణ

మునగాల డిసెంబర్ 17 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్లో వివరాల తుది జాబితా నోటీసు బోర్డులో ప్రచురించినట్లు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 22 గ్రామపంచాయతీలకు తుది జాబితా ఆయా గ్రామపంచాయతీలో ప్రచారణ జరిగినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ జాబితా విడుదల చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ధారా శ్రీనువాస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి

పెద్దవూర, డిసెంబర్ 17 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళ వారం లగచర్ల పేద గిరిజన, దళిత రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు



మేరకు, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదేశానుసారం బీఆర్ఎస్ నాయకులు, పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మెండె సైదులు, సీనియర్ నాయకులు, చలకుర్తి మాజీ సర్పంచ్ కొట్టె బాలయ్య, నాయకులు రమేష్, గోలియా నాయక్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

**కోదాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

లగచర్ల లో ఆందోళన చేస్తున్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు  బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి వినతిపత్రం సమర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్లలో పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కోని కాంగ్రెస్ ప్రభుత్వం వారిని రోడ్డు పాలు చేసే కుట్ర చేస్తుందని, ఫార్మాసిటీ అని, ఇండస్ట్రియల్ కారిడార్ అని మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి, ఆయన సోదరులు దళిత గిరిజన రైతులను భయపెట్టి,,బలవంతంగా భూములు లాక్కోవడం అక్రమమని ఆయన దుయ్యబట్టారు, రాజ్యాంగం పై ప్రమాణం చేసిన ముఖ్యమంతి ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి వారికి అన్యాయం చేస్తు రాజ్యాంగానికి తూట్లుపొడుస్తున్నాడని ఆయన విమర్శించారు ఇలా బలవంతంగా భూములు లాక్కోవడం సరికాదని, మా భూములు మాకే కావాలని అడిగినందుకు రైతులపై అక్రమ కేసులు బనాయించి, జైలులో పెట్టడమేకాక ఆ రైతన్నలపై థర్డ్ డిగ్రీ ప్రయోగం చేయడం అమానవీయ చర్య అని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఏడిపించిన ఏ ప్రభుత్వం ఎల్లకాలం నిలవదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి తన



అల్లుడికి భూములను ధారాదత్తం చేయడానికి పేద దళిత గిరిజన భూములే దొరికాయా అని ఆయన ప్రశ్నించారు. లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, లేకపోతే ఉద్యమం ఇంకా ఉద్ధృతం చేసి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అడ్వకేట్ పాలేటి నాగేశ్వరరావు, నాయకులు మేదర లలిత, మామిడి రామారావు,చింతల నాగేశ్వరరావు, దొంగరి శ్రీను, కర్ల సుందర్ బాబు, బొజ్జా గోపి, షేక్ అబ్బుబకర్, ఎం.డి.ఇమ్రాన్ ఖాన్, చలిగంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ



వార్త

## నారుమడులు పరిశీలించిన ఏ డి ఏ ఎల్లయ్య

**మునగాల డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండల పరిధిలోని గణపవరం గ్రామంలో వరి నారుమడులను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలని నారు మడిలో ఎరువులను వేసుకోవాలని, నారు తీయడానికి వారం రోజుల ముందు 4జి గుళికలు వేసుకోవాలని అన్నారు, చలి తీవ్రత ఉన్నందువల్ల రాత్రి సమయంలో నారుమడిపైన పట్టాలు కట్టుకోవాలని, సాయంత్రం నీళ్లు బాగా పెట్టి, ఉదయాన్నే నీరు తీసేసి, కొత్త నీరు పెట్టాలి అని తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి రేష్మ, రైతులు మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడకు పూర్వవైభవం తీసుకురావాలి

**కోదాడ, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాలలో కబడ్డీ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించి కబడ్డీ క్రీడకు పూర్వవైభవం తీసుకురావాలని కోదాడ మండల కబడ్డీ అసోసియేషన్ అడహాక్ అధ్యక్షులు భూలోకరావు , కర్తయ్యలు అన్నారు. కోదాడ మండల కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఎన్నిక నిమిత్తము స్థానిక ఎమ్మెస్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు మండల కమిటీ అసోసియేషన్ సభ్యులు మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించి వారికి తగిన శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయి క్రీడాకారులుగా తయారు చేయాలన్నారు గ్రామీణ ప్రాంతాలలో ఒకప్పుడు కబడ్డీ క్రీడకు ఉన్న వైభవాన్ని తిరిగి తీసుకురావాలన్నారు అనంతరం మండల అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రాలను అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షునిగా బాగ్దాద్ ఉపాధ్యక్షులుగా వెంకటరత్నం, కత్తి సైదులు, రఫీ ప్రధాన కార్యదర్శిగా నామ నరసింహారావు , సంయుక్త కార్యదర్శి కాంపాటి శ్రీనివాసరావు,షేక్ బాజాన్, పంది తిరపయ్య,ట్రెజరర్ సోంపంగు శ్రీను,నాల్లయ్య ఈసీ మెంబర్లుగా షేక్ షఫీ, శ్రీను, జానీ మండల అసోసియేషన్ చైర్మన్ గా షేక్ ముస్తఫా,గౌరవ అధ్యక్షులుగా మహబూబ్ జానీ, ఈదుల కృష్ణయ్య, ఆరుమళ్ళ సీతయ్య లు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో అల్లం ప్రభాకర్ రెడ్డి, పందిరి నాగిరెడ్డి, గంధం పాండు, ఎస్ఎస్ రావు,సైదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సేవలు మరువలేనివి

**మునగాల డిసెంబర్ 17 ప్రభాతవార్త**



విద్యారంగ సేవలు మరువలేనివి అని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల. రామకృష్ణ యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గణపవరంలో వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ స్వర్గీయ బాణాల వెంకట రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించడంలో కృషి చేశారన్నారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు వెంకట్ రెడ్డి ఉపేందర్ జయశ్రీ రాణి బీసీ నాయకులు గండు గోపి గౌడ్ నెమ్మాది అజిత్ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర ధాన్యం తెలంగాణకు రాకుండా చెక్ పోస్ట్ ఏర్పాటు

**అనంతగిరి డిసెంబర్ 17 ప్రభాత వార్త:**

ఆంధ్ర రాష్ట్రానికు సంబంధించి ధాన్యం తెలంగాణకు తరలిరాకుండా గొండ్రియల గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జాయింట్ కలెక్టర్ రాంబాబు జిల్లా సివిల్ సప్లై అధికారి రాజేశ్వరరావు మంగళవారం చెక్ పోస్ట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఈ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించేందుకు రెవెన్యూ,పోలీస్ అధికారులతో రెండు టీమ్ లను నియమించి,షిఫ్టులవారీగా ఈ టీములు విధులు నిర్వహించనున్నారు.ఆంధ్ర రాష్ట్రం నుండి ధాన్యం పెద్ద ఎత్తున తెలంగాణకు తరలి వస్తుందని రైతుల నుండి ఫిర్యాదులు అందడంతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.పటిష్ట భద్రతతో బందోబస్తు



ఏర్పాటు చేసి ఆంధ్ర రాష్ట్రం నుండి ధాన్యం రాకను పూర్తిగా అరికడతామని, దీనికి ప్రజలందరు మీకు తెలిసిన సమాచారాన్ని తెలుపగలరని కోరారు.. అనంతరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,స్థానిక తహశీల్దార్ హిమబిందు, కోదాడ తహశీల్దార్ వాజిద్ అలీ,ఎస్సై నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ప్రదర్శ

**నడిగూడెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త.**



మండలంలో పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను అధికారులు మంగళవారం ప్రదర్శించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో పోలింగ్ స్టేషన్ల తొలి జాబితాను ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎంపీఓ విజయకుమారి తదితరులు ప్రదర్శించారు. మండలంలో 148 పోలింగ్ బూతులు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పూర్తిగాంచినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వివరాలను సిద్ధంగా ఉంచామన్నారు. జనవరిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

**నడిగూడెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**

రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నడిగూడెం మండల కబడ్డీ కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్తయ్య పాల్గొని కమిటీని వేయడం జరిగింది ఈ కమిటీని కబడ్డీ ప్లేయర్స్ ఏకగ్రీవంగా అధ్యక్ష ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శి ట్రెజరీ పదవులను ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా పేరెల్లి కోటి , ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్ ట్రెజరీ బాణాల నాగరాజు ఉపాధ్యక్షుడిగా నాగార్జున ఈసీ మెంబర్లు మేకల వీరేశం, పుట్టా మహేష్, పందిటి వంశీ వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు మంచి క్రీడాకారులను తయారుచేయునట్లు నూతన కమిటీ సభ్యులు తెలిపారు.



## ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

**నడిగూడెం, డిసెంబర్ 17, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపి నాయకులు నడిగూడెం లో మంగళవారం శంకుస్థాపన చేశారు. సాధ్యమైనంత తొందరలో నిర్మాణ పనులు పూర్తిగా వించి విగ్రహాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లపు నాగేశ్వరరావు,దేవరంగుల వీరన్న, బూరుగడ్డ థామస్,దేవరంగుల దుర్గారావు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి అమలు చేయాలి

*గరిడేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

: అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందునిరుద్యోగ భృతి పై హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన అమలుపై ఇంతవరకు నోరు ఇప్పడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అమలుకు సిద్ధం కావాలనీ ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నప్పటికీ యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అరకొరగానే ఉద్యోగాలను భర్తీ చేశారని తెలిపారు. నిరుద్యోగ భృతి అమలుకు గత కేసీఆర్ ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం హామీపై నోరువిప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, మోడీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారని ఆరోపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో ఐక్య పోరాటాలకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు.



# ఇరుముడితో అయ్యప్ప భక్తులు

*హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

ప్రతిరోజు ఉదయం సంధ్యా సమయంలో చన్నీటి స్నానాలు..ఒక పూటి భొజనం..నేలపై నిద్ర తో 41 రోజులు కఠిన దీక్షను ఆచరించి,అయ్యప్ప కొండ దర్శనానికి వెళ్ళడానికి సిద్ధమయ్యే హుజూర్ నగర్ పట్టణ సమీప అయ్యప్ప భక్తుల యిరుమడి మహోత్సవాన్ని సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో విఘ్నేశ్వర ఆలయం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అత్యధిక సంఖ్యలో అయ్యప్ప మాల ధారణతో స్వాముల తో పాటు గురు స్వాములు పండ్ల హుస్సేన్,అయిలశ్రీనివాస్,చిల్లేపల్లి శ్రీను గురు స్వాముల ఆద్వర్యంలో పలు దేవాలయా ల్లో భక్తి శ్రద్ధలతో పూజలు



నిర్వ హించి అయ్యప్ప యిరుముడి కట్టుకుని ఓం ఓం అయ్యప్ప ఓంకారనాథ అయ్యప్ప అంటూ శబరి గిరీశుని సన్నిధికి బయలు దీరారు.కార్యక్రమంలో గురు స్వాములు సంపంగి నర్సింహా ,కర్నె శ్రీను, వెంక ట్రావ్,సుధాకర్,చెన్నగాని బాలకృష్ణ,కొండలు,రామచందర్,శివ కుమార్,వీరబాబు,బత్తిని కృష్ణ, సతీష్,రాజేష్,అంజిబాబు ఉన్నారు.

## సర్పంచలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

*గరిడేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

:పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మండలంలోని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ సర్పంచులను ఎస్ఐ చలికంటి నరేష్ ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచులు మాట్లాడుతూ ఏడాది దాటినప్పటికీ ఇప్పటివరకు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం అందించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 100 కోట్ల బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించి మాజీ సర్పంచులను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన పేరుతో సంబరాలు చేసుకుంటుందే తప్ప అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేసిన మాజీ సర్పంచులకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదని అన్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఉండగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పల్లెల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు ఖర్చు చేశారు.. సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు ఇతర పనులకు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.. కాంగ్రెస్




ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి మాజీ సర్పంచ్లకు మాత్రం మొండి చేయి చూపిస్తుందని, దీంతో అభివృద్ధి పనుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పెండింగ్ బిల్లుల విషయంలో మాజీ సర్పంచులు అనేకసార్లు ప్రభుత్వాన్ని వేడుకున్నప్పటికీ ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు త్రిపురం సీతారాం రెడ్డి , జోగు అరవింద రెడ్డి, కీత జ్యోతి రామారావు,బొలిశెట్టి సుధీర్,కర్నాటి నాగిరెడ్డి, కుసుమ శ్రీనివాస్ రెడ్డి, నకిరేకంటి ప్రసాద్, మీసాల వెంకటేశ్వర్లు, నల్లపాటి భాస్కర్, రవీందర్ రెడ్డి, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా నాయకులు తెల్లబాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## డ్రగ్స్ ,సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 17 :*

డ్రగ్స్ ,సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్సై అంతిరెడ్డి అన్నారు..మంగళవారం గుడి మల్కాపురం గ్రామం లోని సీత మెమోరియల్ హై స్కూల్ లో జిలా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, పోలీస్ శాఖ, పోలీస్ కళబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి. సైబర్ మోసాలపై 1930 నంబర్ కు పిర్యాదు చేయాలని అలాగే మహిళలు, విద్యార్థినులు వేధింపుల సమస్యలకు 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు..వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం



చేయొద్దన్నారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దుని, .గంజాయి మత్తుమందులకు బానిసలు కావొద్దన్నారు.. మొబైల్ ఫోన్లను ఎక్కువగా వాడకుండా మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లి తండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు..అదే విధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీత మెమోరియల్ హై స్కూల ప్రిన్సిపల్ పి జె థామస్ , పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కళా బృందం సభ్యులు గోపయ్య, గురులింగం,క్రిష్ణ,చారి, నాగర్జున మరి యు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు పంచాయతీ కార్మికులు ఆశా కార్యకర్తలు అరెస్ట్

*గరిడేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులను ఆశ వర్కర్లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు తమ సమస్యల పరిష్కారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తుండగా వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పడంతోపాటు కనీస వేతనం 26 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు. కార్మికులవేతనాలు ఆరు నెలలుగా పెండింగ్ లో ఉండటంతో వారి జీవన పరిస్థితులు అధ్వానంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు .గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది నూటికి 90 మంది ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాలే ఉన్నాయని వీరి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ప్రభుత్వాలు మారిన పంచాయితీ కార్మికుల పరిస్థితులు మారడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల, ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బాలకృష్ణ, నాగరాజు, ఇసాక్, గంగరాజు, రాముల నాయక్, రవి, వెంకటాచారి, మరియమ్మ, మోలానా, లింగమ్మ, నరసయ్య, ముత్తయ్య, అంజయ్య, పెద్ద సైదులు, రమేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక సందర్శన

*రాజపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



రాజపేట మండలం రఘునాథపూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరుగుతున్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి కందుల సత్యనారాయణ అకస్మికముగా సందర్శించారు. ఈ సమావేశం లో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, వారిని మన పిల్లలుగా భావించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారువచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు పదవ తరగతి విద్యార్థుల విద్యాభ్యాసాన్ని పరిశీలించి వారికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరము మధ్యాహ్న భోజనం ను పరిశీలించి విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలల నిర్వహణ, పర్యవేక్షణ పట్ల ఎంఈఓ చందా రమేష్ ను డిఇఓ ప్రత్యేకంగా అభినందించారు. వీరి వెంట అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ , మండల విద్యాధికారి చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## రేణిగుంటలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో పద్మజ

*రాజాపేట డిసెంబర్ 17 ప్రభాతవార్త*



రాజాపేట మండలం రేని కుంట గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారిని పద్మజ మంగళవారం రైతులకు అవ గాహన కల్పించారు. యాసంగి పంట, విత్తనాలు, కలుపు యాజవ ాన్యం, బయో ఫెర్టిలైజర్ వల్ల కలిగే లాభాలను వివరించారు. రైతులను అనుమానాలను నివృత్తి చేశారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

*రాజపేట డిసెంబర్ 17 ప్రభాతవార్త*

రాజాపేట లో మంగళవారం భారతీయ జనతా పార్టీ రాజపేట కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి మాట్లాడారు. యాసంగి వరి నాట్లు ప్రారంభమైనందున రైతులు పెట్టుబడికి ఇబ్బంది పడకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఇటువంటి జాప్యం లేకుండా ఏకకాలంలో రెండు పంటలవి నిధులు ఎకరానికి 7500 రూపాయలు విడుదల చేయాలని , రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో చెల్లిమేళ లక్ష్మణ్ బూరుగు శేఖర్ రెడ్డి బండి సిద్ధులు దిడ్డి నరసింహులు సత్యనారాయణ రంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నమిలలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన

*రాజపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

రాజపేట మండలం నెమిల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే మంగళవారం కొనసాగించారు. ఈ సర్వేలో సర్వే అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీ జమీల్, కారోబార్ యాకయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధర్మ హరినాథ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డయాలసిస్ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి

...రెగ్యులర్ డాక్టర్స్‌ను నియమించాలి


...డివైఎఫ్ఐ వినతి

**మర్రిగూడ,డిసెంబర్17,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణమే డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని డివైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.మంగళవారం ఆసుపత్రిలో సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సిఐటియు కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ పేరుకే 30 పడకల ఆసుపత్రి అని ,డాక్టర్లు ఆరుగురు మాత్రమే ఉన్నారని,వారు డిప్యుటేషన్‌పై వచ్చారని, తక్షణమే రెగ్యులర్ డాక్టర్స్‌తోపాటు ,సరిపడా సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు వివిద రకాల వ్యాధులతో 200 నుండి 300 వరకు పేషెంట్లు వస్తుంటారని ,ఎమర్జెన్సీ వార్డుల్లో 15 నుంచి 20మంది పేషెంట్లు ఉంటారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి సంబందిత డాక్టర్లు,సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.డయాలసిస్ కేంద్రం లేకపోవడంతో పట్టణాలకు చికిత్స కోసం వెళ్లి రోగులు వైద్యం కోసం



డబ్బులు ఖర్చు చేస్తూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అదేవిదంగా పూర్తి స్థాయిలో ప్రసూతి సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా మెరుగైన,ఆధునిక వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.వారంరోజుల్లో డయాలసిస్ కేంద్రం ప్రారంభం కాకపోతే జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పగిళ్ల సాయితేజ, జిల్లపల్లి శివ, ప్రజా సంఘాల నాయకులు సల్వోజు రామలింగాచారి, పగిళ్ల సాయి,రాజునాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త



## లగచర్ల రైతులను విడుదల చేయాలి

...అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

*మర్రిగూడ,డిసెంబర్17,ప్రభాతవార్త:*



లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించి నిర్భంధించడం జరికాదని ,వెంటనే వారిని విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు మర్రిగూడ మండల కేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు.ఈ కారక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాల్ మార్కెట్ మాజి చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మాజి అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్,పిఏసిఎస్ చైర్మన్ పందుల యాదగిరిగౌడ్, వెంకటరమణారెడ్డి, నల్ల యాదయ్య, నరసింహ, ఎడ్ల శ్రీరాములు, నగేష్,అంతిరెడ్డి,చెరుకు శ్రీరాములు, గోపినాయక్, కొలుకుల పల్లి యాదయ్య, సంతోష్, హరిప్రసాద్, బీరప్ప, యాదగిరి, నరేష్, ప్రకాష్, రఘు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్భంధాలతో పోరాటాలు ఆపలేరు

...సిఐటియు

*మర్రిగూడ,డిసెంబర్17,ప్రభాతవార్త:*



తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని చలో హైద్రాబాద్‌కు వెళుతున్న కార్మికులను నిర్భంధించడంవల్ల ధర్నాలు ,పోరాటాలు ఆగవని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలు అనారోగ్యాలకు గురి కాకుండా మురికి కాలువలను శుభ్రం చేస్తున్న కార్మికులు వేతనాలు పెంచాలని,తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని వెళుతున్న వారిని అరెస్టు చేయడం న్యాయం కాదని అన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి కార్మికులను మరచి అరెస్టు చేస్తున్నారని ,వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వేతనాలు పెంచాలని,ఉద్యోగ భద్రత,మల్టీ పర్పస్ విధానం రద్దు ,తదితర న్యాయమైన డిమాండ్‌లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోలేపల్లి రాములు,సిలువేరు మహేష్,ఆవుల ముత్తయ్య, గ్యార యాదగిరి,ఊరుపక్క నరసింహ,ఊరుపక్క భిక్షమయ్య,యాచారం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో ఫ్లోరోసిస్ ట్రైనింగ్

*మర్రిగూడ,డిసెంబర్17,ప్రభాతవార్త:*



హాస్పిటల్ సిబ్బంది సమయపాలన పాటించాలని డిఎంహెచ్‌వో డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మర్రిగూడ పిహెచ్‌సి నందు ఫ్లోరోసిస్ శిక్షణ నిర్వహించారు .కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫ్లోరోసిస్ శిక్షణలో భాగంగా మండలంలో ఇంటింటి సర్వే చేపట్టి ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని అన్నారు.త్వరలో ప్రారంభం కానున్న డయాలసిస్ విభాగాన్ని సందర్శించారు.ఫార్మసి నందు లభిస్తున్న మందులను తనిఖీ చేశారు.హాస్పిటల్ సిబ్బంది సమయ పాలన పాటించాలని ,రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,చండూరు డిప్యూటీ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, పివోడిడిటి డాక్టర్ కృష్ణకుమారి,హాస్పిటల్ సూపరిండెంట్ శంకర్‌నాయక్, డాక్టర్లు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖి చేసిన

...డిఎస్‌వో వెంకటేశ్వర్లు

*నాంపల్లి,డిసెంబర్17,ప్రభాతవార్త:*



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు నిర్వాహకులలకు సూచించారు.మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖి చేశారు.ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించారు.రైతుల భూమి పాస్‌బుక్ వివరాలు నమోదు చేయాలని, ఏఈవో ధ్రువీకరణ ఉండాలని,రైతుల ధాన్యం త్వరగా మిల్లులకు పంపించాలని కేంద్రం పిఏసిఎస్ ఇన్చార్జ్ నితీష్ కుమార్‌కు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా చూడాలని,వారి అకౌంట్‌లో డబ్బులు త్వరగా అయ్యేలా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, రైతులు,తదితరులు ఉన్నారు.

## షాపులు,రెస్టారెంట్ల నిర్వాహకులు విధిగా లెసెన్స్‌లు కలిగి ఉండాలి

...రెస్టారెంట్లు , షాపులలో తనిఖి

...మున్సిపల్ కమీషనర్ యండి మున్వర్ అలీ



**చండూరు,డిసెంబర్17,ప్రభాతవార్త:** చండూరు పట్టణ పరిధిలోని రెస్టారెంట్లు,షాపులలో ట్రేడ్ లైసెన్స్‌లకు సంబందించి మున్సిపల్ కమీషనర్ యండి మున్వర్ అలీ మంగళవారం తనిఖీ చేశారు. పరిశుభ్రత పాటించని రెస్టారెంట్లకు రూ.4000లు జరిమానా విధించారు. షాపులు,రెస్టారెంట్ల నిర్వాహకులు విధిగా లెసెన్స్‌లు తీసుకోవాలని తెలిపారు.ఈ తనిఖీల్లో వార్డు ఆఫీసర్స్ , ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్,బిల్ కలెక్టర్‌లు,పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన నిలయాలు

..మంచి పుస్తకం,మంచి స్నేహితుడిలాంటిది



**చండూరు రూరల్,డిసెంబర్17,ప్రభాతవార్త:** గ్రంధాలయాలు విజ్ఞాన బాంఢాగారాలని, గ్రంథాలయంలో మంచి పుస్తకం మంచి స్నేహితుడ లాంటిదని, వందమందితో సమానమని నల్లగొండ బార్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీగిరి లింగయ్యగౌడ్ ,కోశాధికారి మంచుకొండ రమేష్‌లు అన్నారు.ఇటీవల కాలంలో జిల్లాలోని చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే గ్రంధాలయాన్ని వారు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల తుమ్మలపల్లి గ్రామంలోని ప్రజలకు విజ్ఞానాన్ని అందించే మంచి పుస్తకాలు, నిరుద్యోగులకు ఉపయోగపడే కాంపిటీషన్ పుస్తకాలు అందుబాటులో ఉంచడం అభినందనీయం అన్నారు.ఇలాంటి గ్రంథాలయాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.తుమ్మలపల్లి గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో లాయర్స్ అసోసియేషన్ నాయకులు ఐతరాజు మోహన్, భువనగిరి రవి, కురుపాటి లక్ష్మయ్య,కాశిమల్ల వెంకటయ్య, రాజ్‌కుమార్, లింగస్వామి, కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## శాంతి కమిటీ సమావేశం

*చింతపల్లి,డిసెంబర్17,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా కమిటీ ఆదేశాలమేరకు క్రిస్మస్ వేడుకలకు సంబందించి చర్చి ఫాదర్ ,పాస్టర్లు ఇతర క్రైస్తవ పెద్దలతో శాంతి కమిటీ సమావేశం దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేయబడుతుందని చింతపల్లి తహసీల్దార్ రవికాంత్ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జరిగే సమావేశానికి చర్చి ఫాదర్‌లు ,పాస్టర్లు ఇతర క్రైస్తవ పెద్దలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# నగదు రహిత చెల్లింపులను సద్వినియోగం చేసుకోవాలి

### పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** వెలిమినేడు పీఏసీఎస్ కార్యాలయంలో నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చిన నగదు రహిత చెల్లింపులను రైతులు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి కోరారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన పాలకవర్గ సభ్యులతో కలిసి నగదు రహిత చెల్లింపులను ప్రారంభించి మాట్లాడారు. గత కొన్నేళ్లుగా సంఘంలో ఆర్థిక లావాదేవీలు కేవలం నగదు ద్వారా మాత్రమే చెల్లింపులు జరుగుతుండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో క్యూఆర్ కోడ్ తో ఫోన్ పే సేవలను మంగళవారం నుండి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. రైతులు



తమ అవసరాల మేరకు సంఘంలో నగదుతో పాటు నగదు రహిత ఆర్థిక లావాదేవీలు జరుపుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్లు పిశాటి భీష్మారెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవితా అంజిరెడ్డి, ఏదుళ్ల అజిత్ రెడ్డి, మామిడి శ్రీరాములు, బోయపల్లి స్వామి, మేడి అచ్చమ్మ, మురాల గోపయ్య, గంగాపురం భాస్కర్, సీఈవో బొంతల రాజిరెడ్డి, సిబ్బంది, రైతులు అరూరి జ్యోతి, మేడబోయిన దుర్గయ్య, వీరేష్, శ్రీను, సురుగూరు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వెలిమినేడును మండలంగా ఏర్పాటు చేయాలి

### అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన

**చిట్యాల రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం ప్రస్తావించారు. వెలిమినేడును మండలంగా ఏర్పాటు చేయాలని ప్రజల నుండి డిమాండ్ వస్తున్నదని వారి కోరిక మేరకు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ సంబంధిత అధికారులతో రిపోర్టులు తెప్పించుకుని ఫీజుబులిటీ ఉంటే ప్రభుత్వం ఎలాంటి బేషజాలాలకు పోకుండా మండలం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వెలిమినేడు మండలం ఏర్పాటు విషయాన్ని అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యేకు మండల సాధన సమితి గౌరవ అధ్యక్షుడు దేశబోయిన నరసింహ, అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కూనురు గణేష్, కోశాధికారి గోలి సాయి, ఆడెపు మహేష్, గోలి చింటూ తదితరులు ఒకప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి బూత్ అధ్యక్షుల ఎంపిక

*చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ సంస్థాగతంఎన్నికల్లో భాగంగా బూత్ కమిటీ సమావేశం నిర్వహించి, నూతన బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 98వ బూత్ అధ్యక్షుడిగా బిజెపి సీనియర్ నాయకుడు పాలకూరి వెంకటేశం, 99వ బూత్ అధ్యక్షుడిగా కందాటి చంద్రా రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఏసీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా బిజెపి ప్రతి కార్యకర్తలు పనిచేయాలన్నారు. బూత్ స్థాయి లో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందెలా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని



అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, బానుక ఉదయ్, పన్నాల మోహన్ రెడ్డి, దోనూరి హనుమంత్ రెడ్డి, తోర్పునూరి మల్లేష్, ముప్ప వెంకటరెడ్డి, సూడి ధర్మేందర్ రెడ్డి, పన్నాల జాన్ రెడ్డి, కాలేటి రాము తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పధకలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని బిజెపి నల్లగొండ జిల్లా సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ కట్ట సుధాకర్ రెడ్డి అన్నారు. చిట్యాలలో మంగళవారం పార్టీ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీలు పూర్తి చేసి పార్టీని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాస శ్రీనివాస్, చికిలమెట్ల అశోక్, గుండాల నరేష్ గౌడ్, గంజి గోవర్ధన్, కందటి నర్సి రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

*చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లే కార్మిక సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టులను సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్రంగా ఖండించారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం తెల్లవారు జామున నగేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# విలేఖరికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రానికి చెందిన ఆంధ్రప్రభ విలేఖరి పసునూరి చంద్రశేఖర్ సతీమణి పద్మ సోమవారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల పట్టణ ప్రజలు, నాయకులు సంతాపం తెలిపారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి,యానాల రాంరెడ్డి, వడ్డెగోని నర్సింహ్మా, ఐతరాజు యాదయ్య, పుల్లెంల ముత్యాలు, జెరిపోతుల భరత్, పుల్లెంల అచ్చాలు, దోసపాటి వేణు, దోసపాటి కోటయ్య, కొప్పు నర్సింహ్మా,అర్థం శ్రీనివాస్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, గట్టు అశోక్ తదదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ధృఢత్వానికి దోహదపడతాయి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



గ్రామంలో నిర్వహించే క్రీడా కార్యక్రమాలు యువత మానసిక ధృఢత్వానికి దోహదపడతాయని వాటిని ప్రోత్సహించడానికి తాము ఎల్లవేళలా ముందుంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ సనియర్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, యువ నాయకులు ఎల్లెందుల లింగస్వామి (కిట్టు) లు అన్నారు.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఛాలెంజ్ యూత్ క్రికెట్ సభ్యులు టోర్నమెంటు గ్రౌండ్ క్లీనింగ్ కోసం విరాళాన్ని అందించి మాట్లాడారు.క్రీడల ప్రోత్సాహానికి తాము పూర్తిగా సహకరిస్తామని అన్నారు.క్రికెట్ గ్రౌండ్ శుభ్రపరచడానికి సహకరించిన నాయకులకు యువత పూలబొకేలు,శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# 12 వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీ 12వ వార్డులో ఇందిర మహిళ సర్వేను నిర్వహించారు. వాడు అధికారులతో కలిసి కౌన్సిలర్ రెముడాల లింగస్వామి ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించారు. జిట్టా చంద్రకాంత్, జడల జ్యోతి, మహేష్ తదితరులు ఉన్నారు.

# బీసీలు సామాజికంగా ఎదగాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త :*



ఢిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో బీజేపీ నాయకుడు, బీసీసీఈ డైరెక్టర్ తూళ్ల వీరేందర్ గౌడ్ నేతృత్వంలో సోమవారం నిర్వహించిన బ్యాక్‌వార్డ్ క్లాసెస్ సెంటర్ ఫర్ ఎంపవర్‌మెంట్ (బీసీసీఈ) ఆధ్వర్యంలో ఓబీసీలు, సామాజిక సంస్కరణలపై సింపోజియమ్ఠ పేరుతో ఏర్పాటు చేసిన సదస్సులో చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్ గౌడ్ ఆసంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు సామాజికంగా ఎదగాలని, దేశానికి బీసీలు వెన్నుముకలా ఉన్నారని అన్నారు. ఓబీసీ కమ్యూనిటీకి సాధికారత, పాలన మరియు సామాజిక సంస్కరణలపై అర్థవంతమైన చర్చలను నడపడంలో ఇటువంటి సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.




# సైబర్ నేరాలు పట్ల జాగ్రత్త వహించాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 17** ఇటీవల ముంబాయ్ పోలీసులమని సైబర్ నేరస్తులు సామాన్య ప్రజలను,ఉద్యోగస్తులను టార్గెట్ గా చేసుకుని, ఫోన్ చేసే మేము ముంబాయి/నార్కోటిక్స్/సిబిఐ లు అని చెప్పి, మీ పేరు, మీ ఆధార్, పాస్, బ్యాంకు డిటెయిల్స్ అన్ని చెప్పి, మీ పేరుతో ఒక పార్సెల్ ఇరాన్/ఇరాక్/ఇజ్రాయిల్ దేశాలకి వెళ్ళడానికి బుక్ అయింది. ఆ పార్సెల్ ని మేము పట్టుకున్నాము,అందులో నార్కోటిక్ డ్రగ్స్ ఉన్నాయి,మీ మీద కేసు బుక్ చేస్తున్నాము అని చెప్తారు.మీ మీద కేసు బుక్ అయితే మీ ఉద్యోగం పోతుంది, మిమ్మల్ని అరెస్ట్ చేస్తాము, మీ పరువు పోతుంది, మీ కుటుంబ సభ్యులు ఇబ్బంది పడతారు అంటూ మభ్య పెడతారు.అలా చేయకుండా ఉండాలంటే వెంటనే డబ్బులు పంపండి వెంటనే పంపకపోతే మీ మీద కేసు ఫైల్ చేస్తాము అని టైం చెప్పి కంగారుపెడుతూ మీ చేత బలవంతంగా మీ వద్ద ఉన్న డబ్బులు మొత్తం పంపమని బెదిరిస్తారు మరియు బ్యాంకు లో లోన్ తీసుకునేటట్లు చేసి, ఆ డబ్బులు మొత్తం వాళ్ళకి పంపమని బెదిరిస్తూ మోసాలు చేస్తున్నారు. ఈలాంటి ఘటన ముంబై నార్కోటిక్స్ డిపార్ట్‌మెంట్ అని చెప్పి నల్లగొండ 2



టౌన్ పరిదిలో ఒక బాధితురాలికి కాల్ చేసి పైన తెలిపిన విధంగా బ్యాంకు ఖాతాలోంచి దాదాపు రూ.5 లక్షలను లూటీ చేశారు. తర్వాత తాను మోసపోయానని గ్రహించిన బాధితు రాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో నల్గొండ రెండో టౌన్ పీఎస్‌లో ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. ఈలాంటి ఘటనలో ఇప్పటికే చాలా మంది అమాయకులు మోస పోతున్నారు. కావున ఇలా వచ్చిన ఫోన్ కాల్స్ ని నమ్మవద్దు. నమ్మి మోసపోవద్దని సంఘటన జరిగిన వెంటనే 1930 కి ఫోన్ కాల్ చేయండి లేదా https://www.cybercrime.gov./ రిపోర్ట్ చేసి, మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి రిపోర్ట్ ఇవ్వాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# లగచర్ల రైతులపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్





**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 17:** కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ, అక్రమ కేసులు పెట్టడమే కాకుండా థర్డ్ డిగ్రీ ఉపయోగించి జైల్లో పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ దళిత, గిరిజనులను, రైతులను తీవ్రంగా అణిచివేతకు గురి చేస్తున్నారని, పేద దళిత గిరిజన, రైతుల భూములను బలవంతంగా లాక్కొని రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై అణిచివేత ధోరణి వీడనాడాలని డిమాండ్ చేశారు. పేదలపై చేస్తున్న అరాచకాలను వెంటనే అరికట్టాలని, ఫార్మా కంపెనీకి మా భూములు ఇవ్వం అన్నందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకే పోలీసులు రైతులపై విచక్షణ రహితంగా కేసులు పెట్టి, బలవంతంగా హింసిస్తూ అవమానపరుస్తున్నారని ఆరోపించారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తున్నారని, ప్రజా అణిచివేత ప్రభుత్వంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి, లగచర్ల రైతులను, దళిత గిరిజన రైతులను కాపాడాలని అంబేద్కర్ అందజేసిన వినతిపత్రంలో కోరారు. రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తూ, నిరంకుశ పాలనను నిరసిస్తూ ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలని రవీంద్ర కుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి జైల్లో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## రెడ్డిపల్లి ప్రతిమ మృతికి పలువురి నేతల పరామర్శ



**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త** కట్టంగూర్ మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి సాగర్ సోదరుడు సైదులు సతీమణి ప్రతిమ అకాల మరణం చెందగా వారి పార్థివదేహానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . నివాళులు అర్పించిన వారిలో నకిరేకల్ నియోజకవర్గ టీపీసీసీ అధికార ప్రతినిధి, కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నరసింహయాదవ్,మాజీ జడ్పీటీసీ ,ఎంపీటీసీ 2 మాద యాదగిరి గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు చెరుకు యాదగిరి,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపిటిసి నక్క సత్తయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు మేడి విజయ్ కుమార్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివకుమార్, సుంకరబోయిన ఎల్లయ్య యాదవ్, గుండు శేఖర్ గౌడ్, ఊట్కూరి రాజశేఖర్, ఐతగోని సైదులు పాల్గొన్నారు.

## రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులు ఎన్నిక

*కేతేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల ఇనుపాముల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపిగౌడ్ ఆధ్వర్యంలో నూతన బూత్ అధ్యక్షులు 277 తిరుగుడు శైలజ, 278 చనగాని నాగరాజు, 279 తిరుగుడు జగదీష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు క్రియాశీల సభ్యత్వం ఇంచార్జి మండల వెంకన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుండ్ల సాయన్న సభ్యత్వం కన్వీనర్ గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, కో కన్వీనర్ రాచకొండ శ్రీనివాస్, గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కో కన్వీనర్ రాచకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు అయితగోని అనిత, మండల ప్రధాన కార్యదర్శి బెజవాడ సతీష్, పిట్టల వెంకటేష్, మండల కోశాధికారి ఉపేంద్రచారీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

### ...భవాని పవన్‌కుమార్



**చింతపల్లి,డిసెంబర్17,ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు అభినందనీయమని మాజి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ అన్నారు.మాల్ వెంకటేశ్వర నగర్‌లోని లైఫ్ స్టార్ హాస్పిటల్‌లో మంగళవారం మలక్‌పేట్ కేర్ హాస్పిటల్‌వారి ఆధ్వర్యంలో మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్‌లో ఉచిత గుండో వైద్య శిభిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భవాని పవన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్‌లు హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉచిత గుండె వైద్య శిభిరంలో ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసినట్లు తెలిపారు.లైఫ్ స్టార్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. సుమారు 300 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసినట్లు లైఫ్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్ సిబ్బంది, కార్డియాలజిస్ట్ డా.వినోద్, జనరల్ సర్జన్ స్వరణ్,ఆర్థోపెడిక్ డా.జగదీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాస భాస్కర్,పాలకుర్ల రాజు,కానుకుర్తి శ్రీనివాస్, రసీద్,రామ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి,గ్యార నరేష్,బాలు, ల్యాబ్ టెక్నీషియన్ మధు, జనార్ధన్‌గౌడ్, పాండు,సిస్టర్ లలిత,శ్రావణి, పూజ,స్వాతి,వివిద పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

### ...శివర్ల రమేష్

**చింతపల్లి,డిసెంబర్17,ప్రభాతవార్త:** వచ్చే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు,నాయకులు సంసిద్ధులై బిజెపి సత్తా చాటాలని మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. చింతపల్లి మండల కేంద్రంలోని 33,34 బూత్ కమిటీలు రమేష్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. బూత్ అధ్యక్షులుగా పాలకుల రాజు,మొగిలమోని మల్లేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా మండలంలోని కార్యకర్తలు, నాయకులు సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. మండల ప్రజలు కాంగ్రెస్ పరిపాలన అదేవిదంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన పరిపాలన చూశారన్నారు. గత 10 సంవత్సరాలనుండి కేంద్రం ప్రభుత్వం నిధులతోనే గ్రామపంచాయతీలు నడుస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసని ,ఈ సారి గ్రామస్తులంతా బిజెపికి అవకాశం ఇవ్వాలని గ్రామంలో నిర్ణయించుకున్న విషయం కోడై కూస్తుందన్నారు. మండలంలోని బిజెపి కార్యకర్తలు,నాయకులు కలిసికట్టుగా శ్రమించి గ్రామ ప్రజల సమస్యలపట్ల స్పందించి గ్రామంలో ఇంటింటికీ నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి గ్రామస్తులకు గడపగడపకు చేరవేయాలని ,చింతపల్లి గ్రామంలో బిజెపి ప్రజా ప్రతినిధులను గెలిపించుకోవడం కోసం కలిసికట్టుగా పని చేసి కాశాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు శ్రమించాలని ఆయన దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్ల ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,కుకుడపు రామకృష్ణ,వెన్నం శేఖర్, మహమ్మద్ జాంగిర్,కుంభం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు మహేష్, కుందేళ్ల శ్రీశైలం, గజ్జె అభినవ్,గంగల వెంకటయ్య,జక్కుల రమేష్,రాపర్తి సతీష్,గడ్డి సైదులు,శివర్ల నగేష్ యాదవ్, మొగిలమోని రవి యాదవ్, గడ్డి మహేందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు



## మంచినీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

**రామన్నపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించడానికి మంచినీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం పలువురు సామాజిక కార్యకర్తలు జిల్లా కలెక్టర్ హనుమంతుకు వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఈ కార్యకర్తలు నోముల యాదగిరి, డాక్టర్ కురుమేటి నవీన్ కుమార్, నేటి రాజు, ఎర్ర నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచినీటి సౌకర్యం లేక బయట 20, రూపాయలు మిర్చి ఒక లీటరు నీటిని పోలు చేయాల్సి వస్తుంది అని ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో తక్షణ వీధి ఆధ్వర్యంలో కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్పందించిన కలెక్టర్ హాస్పిటల్ సూపరింటెంట్ తో మాట్లాడి ఈ విషయం మిషన్ భగీరథ మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించినట్లు వారు తెలిపారు.



## లగచర్ల రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**బీబీనగర్ డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం లాగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి నిర్బంధించడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం రైతన్న చేతులకు బీడీలు వేయడం అనిచివేత, నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాదె నరేందర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, చింతల సుదర్శన్ రెడ్డి కొలను దేవేందర్ రెడ్డి, ఆల్వా మోహన్ రెడ్డి, జక్కి నగేష్, గోలి సంతోష్ రెడ్డి గోదే శ్రీశైలం, వెంకటేష్ శ్రీనివాస్, సోమారం శంకర్, పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకులు సత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీబీనగర్ డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకలి సత్తయ్యగౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరిగే పోచయ్య ముదిరాజ్, మాజీ వార్డ్ సభ్యులు పెంట బోయిన రాము ముదిరాజ్, నాయకులు చంద్ర గాని కొండల్ గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, అరిగే వెంకటేష్ ముదిరాజ్, ఆరుముల్ల యాదయ్య ముదిరాజ్, కనక బోయిన నాగరాజ్ ముదిరాజ్, పెంట బోయిన గోపాల్ ముదిరాజ్, రామిడి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఓటర్ లిస్టులు

**గుండాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త:**

మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డులో మండలంలోని అన్ని గ్రామ గ్రామపంచాయతీల వార్డు వారి పోలింగ్ స్టేషన్ల తుది జాబితా ఓటర్ లిస్టు ను ఎంపీడీవో పి శంకరయ్య ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సంబంధించిన ఓటర్ లిస్ట్ సవరణ తుది జాబితా ప్రింట్ అయిన అనంతరం ఆయా గ్రామపంచాయతీ నోటీసుబోర్డు లో ఉంచామని, ఎలాంటి తప్పులుదొర్లిన బిఎల్ఓ ల ద్వారా సరిచేసి ఆయా గ్రామ పంచాయతీల వద్ద ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేశామని, దానిని గ్రామస్తులు తమ ఓటర్ నమోదును చూసుకొని ఎలాంటి పొరపాట్లు జరిగిన బిఎల్వోల ద్వారా సరిచేసుకోవాలని తెలిపారు,ఎంపీ ఓ జి ధనుంజయ, సీనియర్ అసిస్టెంట్ ఏ దేవేందర్,జూనియర్ అసిస్టెంట్ ఆర్ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

**గుండాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**

మండలంలోని వివిధ గ్రామాల తో పాటు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా స్థానిక పోలీసులు ఇండ్ల వద్దనే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు .వాళ్ళ హక్కుల సాధన కోసం హైదరాబాద్ బయలుదేరుతున్న కార్మికులను ఆపడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ వారికి మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జీతాలు అందక దుర్భర జీవితాన్ని గడుపుతున్న కార్మికులకు జీతాలు సరైన సమయంలో అందక ఇబ్బందుల గురవుతున్నారని ,గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలను వెంటనే అందించి పెండింగ్ వేతనాలు చెల్లించి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అమలు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో యావగాని గోపాల్, సూదగాని రామచంద్రు ,ఇటుకల పరుషరాములు ,సిరిపురం యాదయ్య, అనపర్తి గిరిబాబు, నరసయ్య, ఎల్లయ్య, మల్లయ్య, నరసింహ చారి ,ఎర్ర భాను పాల్గొన్నారు



# భువనగిరి వార్త



## గోవులను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి.

**మోత్కూర్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

గోవులను అక్రమంగా తరలించి వాటి మాంసాలను విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ బిజెపి అధ్యక్షుడు పోచం సోమయ్య



మంగళవారం మోత్కూర్ ఎస్ఐ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ఆవులను అక్రమంగా గోవదశాలకు తరలిస్తున్నారని అంతేకాకుండా పట్టణ కేంద్రంలో వాటి మాంసాలను విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వ డాక్టరు అనుమతి లేకుండానే గోవులను కోసి మరియు గోవులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముత్తినేని తిరుమలేశు దశరథ సత్యనారాయణ పాల్గొన్నారు

## నూలు పై సబ్సిడీ త్రీ ప్టు ఫండ్ పథకాలను పున ప్రారంభించాలి.

**మోత్కూర్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతున్న నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ పథకాన్ని పునర్ ప్రారంభించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. చౌటుప్పల్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభలో, జిల్లా చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ పథకాలు పునర్ ప్రారంభించాలని తీర్మాణం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల విదానాలతో చేనేత పరిశ్రమ



పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, అన్నారు. చేనేత పనిలో పూట గడవక, చేనేత వృత్తిని వదలి చాలా మంది కార్మికులు రోజువారి కూలిలుగా, పట్టణ ప్రాంతాలకు వలస వెళ్తున్నారని, చేనేత కార్మికులకు ఉపాధి కల్పించటంలో ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించ్చారు. చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోగ పడుతున్న నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ పథకాలు నిలిచిపోయాయని, వెంటనే పునర్ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**బీబీనగర్ డిసెంబర్ 17, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని హోలియా దాసరి కాలనీకి చెందిన టం టం నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి మంగళవారం నరసమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించి ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టం టం లక్ష్మయ్య, హోలియా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టం టం జహంగీర్, మాజీ ఎంపిటిసి భార్గవ్, మాజీ వార్డ్ సభ్యులు టం టం రాఘవేందర్ రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌లో డిసెంబర్ 19న వాహనాల వేలం

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో వివిధ కేసుల్లో పట్టుబడి చేసిన వివిధ రకాల 15 వాహనాలను ఈనెల 19న బహిరంగ వేలం వేయనున్నట్లు హుజూర్‌నగర్‌ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ పర్యవేక్షణలో నిర్వహించే వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఈనెల 19న ఉదయం 9 గం.లలోపు ముందస్తు ధరావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన వైభవంగా తిరుప్పావై సేవ

*మేళ్లచెరువు డిసెంబర్ 17 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా తిరుపావై సేవ, రెండవ పాశురపఠనం,పారాయణము, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అమ్మవార్లకు అష్టోత్తర నామ కుంకుమార్చనలు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు డిసెంబర్ 17 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీలలో ఫైనల్ పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రదర్శన

*మేళ్లచెరువు డిసెంబర్ 17 ప్రభాతవార్త*

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో, వెంకట రామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లా తండా, కప్పలకుంట తండా, మంగలికుంట తండా, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురం తండా, రామాంజనేయ తండా గ్రామ పంచాయితీల కార్యాలయాల్లో గ్రామ పంచాయితీల ఎన్నికల ఫైనల్ పోలింగ్ కేంద్రాల జాబితాలను బహిరంగంగా ప్రదర్శించి నోటీస్ బోర్డులకు, గోడలకు అంటించారు. ఈ కార్యక్రమాల్లో మహ్మద్‌అబ్దుల్ ఫరీద్, పవన్ కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, సునిత, రషీద్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్యామ్‌కుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్పిజి గ్యాస్ సబ్సిడీ కొరకు ఎమ్ పిడిఓ కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలి

*:మాడుగులపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త.*

మాడుగులపల్లి మండల ప్రజలు, మహాలక్ష్మి పథకం కింద,తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ పొందగోరేవారు గతంలో దరఖాస్తు చేయని వారు ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయాలలో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, మాడుగులపల్లి మండల (ఎమ్ పి డి ఓ) తిరుమల స్వామి,ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు తోపాటు, ఎల్పీజీ వినియోగదారుల నంబరు, ఆధార్ కార్డు వివరాలు, జిరాక్స్, ఎల్పిజి గుర్తింపు ధ్రువపత్రాలతో సహా ఎంపీడీవో కార్యాలయం లోని ప్రజా పాలన సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని, (ఎమ్ పి డి ఓ) ఒక ప్రకటనలో తెలిపారు.ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్

*. త్రిపురారం. ప్రభాతవార్త:*



తమ పెండింగ్ వేతనాల చెల్లింపు తో పాటు న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో తమ హక్కులను హరించలేదన్నారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచి కత్తు పై విడుదల చేశారు.

# ఏపీజీవీబీ ఇకనుండి (టీజిబి) పేరుతో సేవలను అందించనుంది

*.మాడుగులపల్లి,డిసెంబర్*

17 ప్రభాత వార్త : మాడుగులపల్లి మండలంలోని, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు పేరుతో సేవలన ందిసత్తున్న, ఏపీజీవీబీ, ఇక మీదట (టీజి బి)తెలంగాణ గ్రామీణ బ్యాంకు,లో విలీనం చేయబడిన ది, కావున ఇక నుండి తెలంగాణ వ్యాప్తంగా తమ కార్యకలాపాలను (టీజిబి) పేరుతో సేవలను అందించ నున్నట్లు, ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా 28 డిసెంబర్ 2024 నుండి 31డిసెంబర్ 2024 వరకు అన్ని శాఖలలో, బ్యాంకింగ్ సేవలలో, ఆన్ లైన్ సేవలలో, మొబైల్ బ్యాంకింగ్, యు పి ఐ, ఏ టీ ఎమ్ ఖాతాదారులు మొదలగునవి అందుబాటులో ఉండక పోవచ్చాని, అట్టి అసౌకర్యాన్ని ఖాతాదారులకు తెలియచేస్తూ అత్యవసర మైన లావాదేవిల కై, డిసెంబర్ 27 తారీఖు లోపు పూర్తి చేసుకోవాలని, మాడుగులపల్లి (ఏపీజీవీబీ)ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్. మేనేజర్ చంద్ర శేఖర్ రెడ్డి ఖాతాదారులకు, రైతులకు ప్రకటన లో తెలిపారు.

# నెరవేరనున్న నాలుగు దశాబ్దాల కల

*రాజపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

నాలుగు దశాబ్దాల కల, సంవత్సరానికి పైగా రిలే దీక్షలు రఘునాథపురం మండల ఏర్పాటు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రస్తావనతో త్వరలో కానుందని మంగళవారం సాయంత్రం రఘునాథపురం వాసులు సంతోషం వ్యక్తం చేశారు. రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇస్తూ నూతన మండలం ఏర్పాటుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ నుండి నివేదికను తెపించుకొని నూతన మండలం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వారికి తమ గ్రామం తరుపున ధన్యవాదాలు తెలిపారు. రఘునాథపురం గ్రామం నూతన మండలం ఏర్పాటుకు అన్ని విధాలుగా అర్హతలు కలిగియున్నవని ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు స్థలం సౌకర్యం ఉందని, ప్రస్తుతం యస్ సి హాస్టల్ నిరుపయోగంగా ఉందని అందులో తాత్కాలికంగా ప్రభుత్వ ఆఫీస్ లు ఏర్పాటు చేసుకునే విధంగా ఉందన్నారు. రఘునాథపురం గ్రామం నూతన మండలం ఏర్పాటు అనేది 40 సం. కల నెరవేరే దశగా ముందుకు తీసుకుపోతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ బి. శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసారి సితక్క లకు భువనగిరి యం.పి.చమల కిరణ్ కుమార్ రెడ్డి యం.యల్.సి.తీన్మార్ మల్లన్న లకి రఘునాథపురం గ్రామాన్ని నూతన మండల ఏర్పాటుకు కృషి చేస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.




# పది లక్షల భీమా చెక్కు పంపిణీ

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ కర్ణాటక బ్యాంక్‌లో రూ.300లతో చేసిన సురక్ష ప్రమాదభీమా పథకం ఓ పేద కుటుంబానికి అసరాగా మారింది.వివరాలు పరిశీలిస్తే..పట్టణంలోని బాపూజీనగర్‌కు చెందిన బొల్లెద్దు లింగయ్య ఇటీవల సురక్ష భీమా చేసి అకాల మరణం చెందగా మంగళవారం అతని భార్య లింగమ్మకు కర్ణాటక బ్యాంకు రూ.10లక్షల భీమా క్లయిమ్ చెక్కును అందజేశారు. దార్మికసెల్ రాష్ట్ర కో-అర్డినేటర్ చిలుకూరి శ్యామ్, కర్ణాటక బ్యాంక్ మేనేజర్ బాలాజీసింగ్, అసిస్టెంట్ మేనేజర్ కుమార్‌నాయక్, బుచ్చిరెడ్డి,చిల్లంచర్ల అభిలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పరిష్కారించడంలో పూర్తిగావిఫలమైందని మిర్యాలగూడ డివిజన్ ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్‌లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట హాస్టల్ విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులు ఇవ్వాలని ధర్నా చేపట్టి అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తక్షణమే ప్లేట్లు, పెట్టెలు, గ్లాసులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బాలికల కన్వీనర్ ప్రసన్న, వీరన్న, సంపత్, అనిల్, సూర్య, శ్రీను, రవి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులపై అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గము నుండి లగచర్లలో ఫార్మాసిటీ ఏర్పాటు కొరకు చేపట్టిన భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులు నిరసన వ్యక్తం చేయడంతో వారిపై అక్రమ కేసులు బనాయించడంతోపాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బారాస మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బారాస కార్యనిర్వకాధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, ఏఎంసీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య ల తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి వినూత్న నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ, అమానవీయ, అణచివేత విధానాలకు నిరసనగా బాధిత రైతులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బైరం కృష్ణ,వెంకన్న, యాదయ్య తదితరులున్నారు.



## ఐకెపి సెంటర్లో ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

*. తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐకెపి వద్ల కొలుగోలు. కేంద్రాలలో రైతులు ధాన్యం పోసి నేటికీ నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడం కొనుగోలు చేసిన ధాన్యాన్ని లోడింగ్ చేయకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం రైతు వెన్నుముక అని చెప్పుతూ రైతుల వెన్ను విరిచే స్తుందని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య అన్నారు మంగళవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ను సందర్శించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఐకెపి సెంటర్లలో ధాన్యం పోసి నెల రోజులు దాటిన కొన్ని సెంటర్లలో కాంతాలు గాక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రాంతాలు వేసి రైతులకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడారి లింగయ్య గజ్జి రవి దండిగ లింగయ్య ఎల్లంల సోమయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

## నాడు మొత్తం అవినీతిమయం నేడు అభివృద్ధి వైపుపయనం

*తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త తుంగతుర్తి*

ఎమ్మెల్యే మందుల సామేల్ హాయంలోనే తుంగతుర్తి నియోజకవర్గం 12 వందల కోట్ల తోఎంతో అభివృద్ధి చెందిందని తిరుమలగిరి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ మంగళ వారం నాడు మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ , తుంగతుర్తి మండల పరిధిలో 100 ఎకరాలతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే సామేలు కృషి తో పారిశ్రామిక కారిడారును ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి ని కోరారని ఇందుకోసం స్థల పరిశీలన కూడా చేయడం జరిగిందని అన్నారు. రుద్రమ చెరువును రిజర్వాయర్గా మార్చుడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని చెప్పారు. తాటిపాములలో సిసి రోడ్లు ఏర్పాటు తిమ్మాపురం సంగం గ్రామాల మధ్య ప్రమాణ సౌకర్యం కోసం వీటి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని అలాగే తిరుమలగిరి తో పాటు నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు బిటి రోడ్డు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందని ఆయన చెప్పారు. తిరుమలగిరి మున్సిపాలిటీ లో 10 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం. చేపట్టడం జరిగిందని అన్నారు రాష్ట్రంలో , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోనియోజకవర్గంలో. ఎమ్మెల్యే గా మందుల సామేల్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలోనే తుంగతుర్తి నియోజకవర్గానికి 1200 కోట్ల రూపాయల నిధులతోఅన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఘనత ఎమ్మెల్యేగా సామెల్ కేదక్కిందని అన్నారు నియోజకవర్గంలో ప్రజలు సుఖసంతోషాలతో ఎలాంటి అలజడులు దాడులు లేకుండా శాంతియుతంగా జీవనం సాగిస్తున్నారని అన్నారు గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో అధికారంలో అభివృద్ధిపై దృష్టి



పెట్టకుండా బి ఆర్ ఎస్ నాయకులు కేవలం అక్రమ దందాలు భూకబ్జాలు దాడుల పైనే దృష్టి పెట్టి కోట్లాది రూపాయలను అక్రమంగాసంపాదించుకున్నారని చెప్పారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు తిరుమలగిరి మండల ప్రజల చిరకాల వాంఛ ఆయన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందని అన్నారు అలాగే మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు తో తుంగతుర్తి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అడ్డగూడూరులో ఐటిఐ కళాశాల తో పాటు అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు సాగు తాగు నీటి రంగాలకు నిధులు మంజూరు చేయించిన ఘనత దక్కిందని చెప్పారు అభివృద్ధి గురించి చెప్పుకునే హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని ఆయన అన్నారు తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. అవినీతి అక్రమాలకు దాడులకు ఇసుక దందా పాల్పడినందునే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. దళిత బందులో అక్రమాలకు పాల్పడ్డవారే నేడు అసత్య ఆరోపనలు చేయడం తగదని వారన్నారు. క న్నబోయిన మల్లయ్య 14వ వార్డు ఇన్చార్జ్ పత్తి పురం సుధాకర్ మండల కాంగ్రె స్ ఉపాధ్యక్షులు ధరావత్ రామోజీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ కోపరేటివ్ డైరెక్టర్ కిష్ట నాయక్ గుగులోత్ హిరు నాయక్ సేవాలాల్ కమిటీ అధ్యక్షులు రాములు నాయక్, రషీద్ ఖాన్ బెతు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అక్రమ రవాణాను అరికట్టాలి

### చెక్ పోస్టుల వద్ద నిఘా పటిష్టంగా ఉంచాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 17*

: రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభమైనందున సరిహద్దు ప్రాంతాల నుండి ధాన్యం అక్రమంగా రవాణా కాకుండా చర్యలు పటిష్టంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు.. చింతలపాలెం మండలం ఆంధ్రా సరిహద్దు ప్రాంతం కావడంతో మంగళవారం మండల పరిధిలోని చింత్రియాల బల్లకట్టు, పులిచింతల ప్రాజెక్టు, బుగ్గ మాధారం బల్లకట్టు, దొండపాడు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేశ్వరరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వడ్లకు మద్దతు ధర ఉండటంతో ఆంద్రా ప్రాంతం నుండి ధాన్యాన్ని అమ్ముకునేందుకు దళారులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ బృందాలుగా ఏర్పడి మండలంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు వద్ద నిఘా పటిష్టంగా ఉంచాల్లన్నారు. చెక్ పోస్టుల మీదునే కాకుండా ఇతర మార్గాల ద్వారా కూడా ధాన్యం అక్రమ రవాణా చేయకుండా అరికట్టాలన్నారు..మండలంలోని ధాన్యం నిలవలపై కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.. అనంతరం దొండపాడు వద్ద ఉన్న ధాన్యపు లారీలను పరిశీలించి, ధాన్యాన్ని ఎక్కడికి తరలిస్తున్నారని విచారించారు. హైదరాబాద్ పరిసర ప్రాంత రైస్ మిల్లులకు తరలిస్తున్నట్టు రైతులు ద్వారా తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాసులు, తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎస్సై అంతిరెడ్డి, డిటిసీసీలు రాజశేఖర్, రామిరెడ్డి, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఇందిరాల నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాం

### - మాజీ జడ్పీటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ఇందిరాల నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని గరిడేపల్లి మాజీ జడ్పీటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని దివంగత ఇందిరాల నాగరాజు నివాస గృహంలో ఇటీవల మరణించిన




మండల పరిషత్ ఉద్యోగి ఇం దిరాల నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గరిడేపల్లి మండల పరిషత్‌లో అందరితో కలివిడిగా ఉండి అందరికీ సేవలందించడం లో ముందుండే నాగరాజు ఆకస్మిక మరణం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వారికి రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడంతోపాటు మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యో గం అందించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాణోతు వెంకటేశ్వర్లు నాయక్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ జయరాం నాయక్, రామిశెట్టి రాము, నాగరాజు కుటుంబ సభ్యులు ఇందిరాల సీతారాములు, సుధాకర్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతన్నలను రక్షించాలని

*మోటకొండూర్ ప్రభాతవార్త డిసెంబర్ 17*

లగచర్ల రైతన్నల పై జరుగుతున్న అరాచకాలు,అనచివేతల ను రైతన్నలను రక్షించాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బి ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య, మాజీ కో ఆప్షన్ మెంబర్ యం డి బురాన్,బోలగాని లక్ష్మినారాయణ, మాజీ ఎం పి టి సి పన్నాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త



## అక్రమ ఇసుక డంపులు సీజ్ చేసిన తహసిల్దార్ ఆమీన్ సింగ్

*మద్దిరాల 7డిసెంబర్ 17: ప్రభాతవార్త :*



మండల పరిధిలోని ముకుందపురం గ్రామ శివారు పాలేరు వాగు నుండి సమ్మక్క సారక్క గద్దెల వద్ద ముత్యా లమ్మ బండ వద్ద అక్రమంగా దాదాపు 50 నుండి 60 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక నిల్వ ఉంచడంతో సమాచారం మేరకు తాసిల్దార్ అమిన్ సింగ్ వాటిని పరిశీలించి పంచనామ నిర్వహించి సీజ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఇసుక డంపులను గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్ కు భద్రత నిమిత్తం అప్ప చెప్పడం జరిగింది సీజ్ చేయబడిన ఇసుకను ఎలాంటి అనుమతి లేని ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ట్రాక్టర్ సీజ్ చేయబడతాయని తెలియజేశారు. ఆర్ ఐ వహీద్దిన్, పంచాయతీ కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

*.మోతె..డిసెంబర్17 ప్రభాతవార్త.*




..ముఖ్యమంత్రి సొంత నియో జకవర్గమైన కొడంగల్ లోని లగచర్ల రైతన్నలపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్ర యోగించి జైల్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని డా" బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండాల గంగులు, మండల నాయకులు జిల్లెపల్లి ముత్తయ్య, వెంకట రెడ్డి, సుధాకర్, నరేష్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు పిచికారి చేసి మిరప తోట ధ్వంసం

*.నాగారం డిసెంబర్ 17 ప్రభాతవార్త్త*

మందు పిచికారి చేసి మిరప తోటను ధ్వంసం చేసిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్సై ఐలయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బొబ్బలి కనకయ్య తన వ్యవసాయ భూమీ లో సాగు చేసిన ఒక ఎకరం మిర్చి పంటను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మిర్చి తోటకు గడ్డి మందు పిచికారి చేయగా మిర్చితోట పూర్తిగా ధ్వంసం అయ్యింది. దాని విలువ సుమారుగా రెండున్నర లక్షల నుండి మూడు లక్షల వరకు



ఉంటుందని అంచనా. చేతికి అంద వచ్చిన చేను నాశనం అవ్వడం తో దిక్కుతోచని స్థితిలో పడ్డాడు. ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

ఆలేరు డిసెంబర్ 17 ప్రభాతవార్త అక్రమంగా అరెస్టు చేసిన లగ్చర్ల రైతులను వెంటనే విడుదల చేసి, వారి కుటుంభాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వినతిపత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలను పీడిస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్ లోని లగ్చర్ల లో పార్మాసిటీ ఏర్పాటు కోసం చిన్న సన్నకారు రైతుల నుండి భూములను కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తుంటే, భూ సేకరణను అడ్డుకున్న రైతులను అక్రమంగా అరెస్టులు చేసి, రైతులను జైలులో వేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కిందని



అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ ఎంపిపి అనసూయ, కౌన్సిలర్ బి రాములు, శ్రీకాంత్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, మొగలగాని మల్లేష్, , సారాబు సంతోష్, కుండే సంపత్, పూల శ్రవణ్, సంగి నాగరాజు, తదితరులు ఉన్నారు

## రైతులపై పాశవికంగా దాడులకు పాల్పడుతూ బేడీలు వేసిన ఈ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించు

*రాజపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

లగచర్ల రైతులపై ప్రభుత్వం నిరంకుశంగా, పాశవికంగా థర్డ్ డిగ్రీని ప్రయోగిస్తూ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సబ్బుద్ధిని ప్రసాదించమని కోరుతూ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి రాజాపేట మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... గత పాలకుల హయాంలో బీడు భూములుగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని కాలేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బధు, రైతు బీమా వంటి పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి కోటిన్నర టన్నుల దిగుబడిని సృష్టించిన మహనీయులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే.... తమ అనుభవ రాహిత్యం, అవగాహన లేమితో పండుగగా ఉన్న వ్యవసాయాన్ని దండగ మార్చిన ఘనత నేటి పాలకుల దన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజా పాలనా అని చెప్పి రాక్షస పాలన కొనసాగిస్తున్నా రేవంత్ రెడ్డికి త్వరలోనే రైతులు బుద్ధి



చెబుతారని హెచ్చరించారు. తాతల కాలం నుండి వచ్చిన భూములను అప్పనంగా ప్రభుత్వానికి ఇవ్వలేము అని కరాకండిగా రైతులు చెప్పిన వినిపించుకోకుండా బలవంతంగా భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో తెలంగాణ సమాజమంతా కలసిబొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం మండల పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, గుంటి మధుసుధన్ రెడ్డి, ఎర్ర గోకులజస్వంత్, మేక వెంకటేశ్వర్ రెడ్డి, బిళ్ళకుదురు రాజు, భోగ హరినాథ్, గొడుగు రాజు, చింతలకోటయ్య, పాండవుల బిక్షపతి, ఎర గోకుల కృష్ణ చింతల దాసు, చింతల రాజు, వరిమడ్ల బాలకృష్ణ, కరే కనకయ్య రాగిర్ కుమారు గౌడ్, భీమనపల్లి మనోహర్, వైకుంతం, యామ జగదీష్,, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రఘునాథపురం ను మండలం గా ప్రకటించాలని అసెంబ్లీలో కోరిన బీర్ల ఐలయ్య

*రాజపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలం గా ప్రకటించాలని మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. అందుకు సంబంధించిన పూర్తి అర్హతలు రఘునాథపురంకు ఉన్నాయని, సంవత్సరంకు పైగా



రఘునాథపురం తో పాటు 12 గ్రామాల ప్రజలు రిలే దీక్షలు నిర్వహించారని, గతంలో రఘునాథపురం ను మండలం గా ప్రకటిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో బీర్ల ఐలయ్య రఘునాథపురం మండలం పై ప్రస్తావన చేయడంతో రఘునాథపురం గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్‌కు బీఆర్ఎస్ నేతల వినతి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్నలను కాపాడాలని, భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య మాట్లాడుతూ .. అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని, పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని పేర్కొన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ,



అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, రాజ్యాంగ నిర్మాత అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బూడిద సురేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు మిట్ట వెంకటయ్య , గడ్డం చంద్రం, బండ రామస్వామి, అరే శ్రీధర్, పాండవుల భాస్కర్, బండి వాసు, గుణగంటి బాబురావు, దావూద్, సీస నర్సింహులు, చిరంజీవి, వాసం రమేష్, క్రాంతి, ఆకుల శేఖర్, కన్నప్ప, రాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల ఒత్తిడిని అధిగమించడం పట్ల విద్యార్థులకు అవగాహన

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:*

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల భయం ,ఒత్తిడిని ఏ విధంగా అధిగమించాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు అనిల్, సోమేశ్వరి మరియు రమేష్ పాల్గోని విద్యార్థులకు ఎలాంటి భయం , ఒత్తిడి లేకుండా పరిక్షలను అధిగమించాలో పలు సూచనలు చేశారు. మెడిటేషన్ ద్వార ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. సురేష్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ ఎ. సంతోష్ కూమార్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ సాయి వర్ధన్, జ్యోతి మరియు ఆధ్యాపకులు రాజేశ్వరమ్మ, శివశంకర్, వెంకట్ రెడ్డి, వెంకటేశం, మంజుల, తదితరులు పాల్గోన్నారు.







## ప్రభుత్వ విప్ కు అభినందనలు డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు

*ఆలేరు డిసెంబర్ 17 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి కి విన్నవించడం హర్షనీయమని ఆలేరు రెవిన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. మంగళవారం ఆయన ఆలేరు పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ బీర్ల ఐలయ్యకు పోరాట కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు .ఆలేరు చిరకాల కోరిక నెరవేర్చుటకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూసుకొని ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తూ అధికార ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, ఎండి సలీం కళ్ళేపు వడవయ్యా, సముద్రాల సత్యం, బేతి కృష్ణ హరి, పంగ రవి, కమిటీ కారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*తుర్కపల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం మెడిసిటీ హాస్పిటల్ ఘనపూర్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది కి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఊపిరితిత్తుల సమస్యలు, శ్వాస కోశ వ్యాధులు, జ్వరము, దగ్గు, కపము, జలుబు, పిల్లికూతలు ,దమ్ము ,ఆయాసం, అలర్జీ ,అస్తమా ,కరోనా, పోస్ట్ కరోనా ,నిమోనియా ,గురుక సమస్య, క్షయ వ్యాధికి పరీక్షలు నిర్వహించారు. ఉచిత మందులను పంపిణీ చేశారు. 40 మంది రోగులను వైద్య నిమిత్తం హాస్పిటల్కు రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సృజన, దినేష్ ,రాజశేఖర్ ,కీర్తన, హరీష్, రేష్మి ,మార్కెటింగ్ ఇన్చార్జులు సుధాకర్, సంజయ్ ,చేరాలు, సునీల్ ,మానస ,గ్రామస్తులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

నల్లగొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ గా భాద్యతలు తీసుకొని మొట్టమొదటసారిగా మంగళవారం యాదగిరిగుట్ట డిపో ను సందర్శించిన నల్లగొండ రీజనల్ మేనేజర్ జాని రెడ్డి , డిప్యూటీ రీజనల్ మేనేజర్ శివ శంకర్ లను, యాదగిరిగుట్ట డిపో మేనేజర్, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. రీజనల్ మేనేజర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ లు డిపో ఆవరణలో మొక్కలను నాటి ఉద్యోగులను ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ జాని రెడ్డి మాట్లాడుతూ ప్రయాణీకులతో మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. గ్యారేజీ ఉద్యోగులు మంచి కండిషన్, పరిశుభ్రంగా ఉన్న బస్సు ను ప్రయాణికులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ప్ర వీణ్ రెడ్డి, శ్రీనివాస్, జాకబ్, ముత్యాలు, నరసింప ా, డిపో ఉద్యోగులుపాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ

*నేరేడుచర్ల డిసెంబర్ 17 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు క్లబ్ పిఎంజెఎఫ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్, మోటివేషనల్ స్పీకర్ లయన్ రేపాలమదన్మోహన్ విరాళంగా ఇచ్చిన 18 వేల రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని మంగళవారం అందజేశారు, ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మండల విద్యాధికారి పి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కర్రీ సూర్య



నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు కొణతం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, చిలకరాజు.శ్రీను, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమ్మెతో ఎమ్ అర్ సి కార్యాలయానికి తాళం

*నేరేడుచర్ల, డిసెంబర్ 17*

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొనడంతో నేరేడుచర్ల లోని ఎమ్ అర్ సి కార్యాలయానికి మంగళవారం తాళం వేసి కనిపించింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను సాధించుకోవడానికి ఉద్యోగులు గత వారం రోజుల నుంచి జిల్లా కేంద్రంలో సమ్మె బాట పట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నేరేడుచర్ల ఎమ్ అర్ సి భవనం లో పని చేస్తున్న సీఆర్ పిలు, ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్, ఐఆర్ పి, మెసెంజర్లు సూర్యాపేటకు వెళ్లారు. ఇది వరకే వీరందరూ సమ్మె నోటీసును ఎంఈవోకి అందజేశారు. ఈనే




పథ్యంలో వివిద పనుల నిమిత్తం ఎమ్మార్సీ కారా ్యలయి ్హానికి వ న్తు న్న ఉ పా ద్యా య ు ల ు , ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైన సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను త్వరితగతిన తీర్చి వారిని విదుల్లో చేరే విదంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణపై అవగాహన

*నేరేడుచర్ల, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి నైపుణ్య శిక్షణలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కు మంగళవారం పలు రంగాలపై అవ గాహన కల్పించార, ఆఫీస్ అసిస్టె ంట్



షిప్ కోర్సు విద్యార్థులు స్థానిక సహకార సంఘం బ్యాంకు సం దర్శించగా బ్యాంకు మేనేజర్ సతీష్ విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంపై అవగాహన కల్పించారు. ఐటి విద్యార్థులు పట్టణంలోని ఎలక్ట్రికల్ వర్కు షాపు సందర్శించి మోటర్ల రివైండింగ్ పని గురించి తెలుసుకున్నారు . అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు విద్యార్థులు గడ్డిపల్లి కేనికేను సందర్శించి వ్యవసాయ అనుబంధ సంబంధించిన కార్యకలాపాల గురించి అవగాహన పొందారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసు, వెంకన్న, ప్రసాద్, వీరు నాయక్, అపర్ణ, విరేశం తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ రైతు గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పికొడతాం

*హుజూర్ నగర్ టౌన్,డిసెంబర్ 17, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని మాజీ జెడ్పిటిసిలు కొప్పుల సైదిరెడ్డి, జగన్ నాయక్ లు అన్నారు. లగచర్ల రైతుల అక్రమ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రం హుజూర్ నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడు తూ లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెడుతూ,బేడీలు వేసిన నియంతృత్వ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు, ప్రజా వ్యతిరేక విధానాలని అడ్డుకొని వారికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన రోజు నుండి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బందు లకు గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గిరిజనులు పట్ల ప్రేమ లేదన్నారు, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన మంత్రివర్గంలో గిరిజన వర్గానికి ప్రాధాన్యత లేకపోవడం శోచ నీయమన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ విధానాలను నిరసించిన గిరిజనులపై కక్షగట్టి లగచర్లలో బేడీలు వేసి జైలుకు తరలించడం పై బిఆర్ఎస్ పార్టీ నాయకులుగా తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా రానున్న రోజుల్లో రైతులు గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. అమలు గాని హామీలతో మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు



చేయలేక పోయిందన్నారు. లగచర్ల గిరిజన, దళిత రైతుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి వారికి క్షమాపణలు వెంటనే చెప్పాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, హుజూర్నగర్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య,మేళ్లచెరువు మండల నాయకులు బచ్చు శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, నగేష్ రాథోడ్ ,మాజీ సర్పంచ్ వెంకటరమణ, బీఆర్ఎస్ నాయకులు ములకలపల్లి రాంబాబు, అంజి యాదవ్, చంద్రమోళి, పరశురాం, జయరాం, చుక్కయ్య , రామిశెట్టి రాము, పల్లె సంతోష్, తోట బిక్షం,బచ్చలకూరి నాగ శేఖర్, అబ్బి మళ్ళ నాగరాజు, కిట్టు, లక్క వెంకన్న, కోల శీను, గురువయ్య,రవీందర్,లక్ష్మి, రామకృష్ణ, సాయి ,నాగరాజు, మైసయ్య, బాల సైదా, సత్యనారాయణ, నరసింహారావు, వసంత్ నాగరాజు, రాము,చంద్రగిరి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, పిచ్చిరెడ్డి, రత్నశ్రీ, ఇతర బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## గరిడేపల్లి లో అందుబాటులోకి 108 సర్వీసు

*గరిడేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*

:గరిడేపల్లి మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 108 వాహనాన్ని కేటాయించింది. రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని మండల కేంద్రాలకు అవసరమైన చోట 108 కొత్త వాహనాలను కేటాయించింది. దీనిలో భాగంగా మండల కేంద్రమైన గరిడేపల్లికి 108 నూతన వాహనం అందుబాట ులోకి వచ్చింది. దీంతో మండల




ంలోని ప్రజలకు ఈ వాహనంతో ఎంతో ప్రయె ాజనం చేకూరనున్నది. ఈ 108 వాహనంలో పైలెట్ తో పాటు హెల్త్ టెక్నీషియన్ ఉంటారు. హెల్త్ టెక్నీషియన్ ద్వారా ప్రమాద బారిన బడిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించే అవకాశం ఉంటుంది. 108 వాహనంలో పైలట్ గా నేలపట్ల రవి హెల్త్ టెక్నీషియన్ గా ఎం సరిత పనిచేస్తున్నారు. గతంలో మండలంలో ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో నేరేడుచర్ల లేదా హుజూర్నగర్ నుంచి 108 వాహనం వచ్చేది. ఇప్పుడు గరిడేపల్లి మండలానికి ప్రత్యేకంగా 108 నూతన వాహనాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తేవడంతో ప్రమాదం బారిన పడిన వ్యక్తులకు మరింత సేవలు అందించే అవకాశం కలిగింది. మండలానికి ప్రత్యేకంగా 108 వాహనాన్ని కేటాయించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఋణమాఫీ సాగదీత ఇంకెన్నాళ్ళు

*.. గరిడేపల్లి, డిసెంబర్ 17, ప్రభాతవార్త :*

రైతులకు అందించే రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎంతకాలం సాగదీస్తుందని,ఋణమాఫీ పూర్తి కాకుండానే రైతు సంబరాలు జరపుకోవడం సరైంది కాదని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండలంలోని కొండాం ునగూడెంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికే ఋణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించి నేటికీ కూడా పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం విచారకరమన్నారు. రైతులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి రుణమాఫీ విషయంలో అద్దం పడుతుందన్నారు. రెండు లక్షలు ఋణం తీసుకున్న వారు దానికంటే అదనంగా ఉన్న డబ్బులను వారి బ్యాంకు ఖాతాలలో చెల్లిస్తే వెంటనే వారి అకౌంట్లలో రెండు లక్షలు జమ చేస్తామన్నా మాటలు ఎక్కడ అమలు కాలేదన్నారు. రైతులు బ్యాంకులలో పైసలు చెల్లించి నెలలు గడుస్తున్నా, వారి అకౌంట్లలో పైసలు జమ కాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేకుంటే ఎప్పుడు జమ చేస్తారో చెప్పి, రైతులలో గందరగోళం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై లేదా అని ఆయన ప్రశ్నించారు. రైతులకు అందిస్తామని ప్రకటించిన బోనస్ 500 రూపాయలు రైతులకు అందలేదని విమర్శిం చారు. గత సంవత్సరం వానాకాలం పండించిన వరి దాన్యం క్వింటాకు 2800 రూపాయలకు కొన్న రైస్ మిల్లుల యాజమాన్యం, ఈ ఏడాది మిల్లులన్నీ సిండికేట్ అయి 2300 రూపాయలకే క్వింటా ధాన్యాన్ని కొనటంతో రైతులు ఆర్థికంగా నష్టపోయినారని తెలిపారు. ప్రభుత్వం ఇస్తానన్న 500 రూపాయలబోనస్ లో కూడా రైతులకు అన్యాయమే జరిగిందని, కేవలం ఐ కే పి లలో దాన్యం అమ్మిన రైతులకు మాత్రమే బోనస్ 500 ఇస్తామని అంటున్నారని, ఐ కే పి కేంద్రాలను అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయకపోవడంతో సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు, మిర్యాలగూడ, హుజుర్నగర్, కోదాడ, సూర్యాపేట లోని రైస్ మిల్లులలో దాన్యం అమ్ముకొన్నారని, బోనస్ విషయం లో నా రైతుల



పరిస్థితి ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు కష్టపడి దాన్యం పండించి మిల్లులలో అమ్ముకోవడం కూడా తప్పేనా అని ఆయన అన్నారు. ప్రభుత్వం ముందే బోనస్ విధి విధానాలను ప్రకటిస్తే రైతులు దానికి అనుగుణంగా దాన్యం అమ్ముకునే వారని ఆయన అన్నారు. రుణమాఫీ పూర్తి చేయకుండా, 500 బోనస్ రైతులకు ఇవ్వకుండా సంబరాలు జరుపుకోవడంలో అర్థం లేదని, ఇప్పటికైనా రుణమాఫీ పూర్తి చేసి, రైతులందరికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి సంబరాలు జరిపితే రైతులందరు పాల్గొంటారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి సానుకూలంగా ఉండే విధానాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు అంబటి వెంకటరెడ్డి,గొదుమల ఈశ్వరాచారీ,దైద ఏసుపాదం, మాతంగి వెంకన్న, కేతిరెడ్డి సంజీవరెడ్డి, మాతంగి ప్రేమానందం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

*..చింతలపాలెం ( ప్రభాత వార్త) డిసెంబర్ 17 :*

లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్య క్షుడు సత్యన్నారాయణ రెడ్డి అన న్నారు.. మంగళవారం మండల కేంద్ర ంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం అక్ర మంగా చేసిన లగచర్ల గిరిజన రైతుల నిర్బంధానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ గారి ఆదేశాల మేరకు , జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపు మేరకు దొండపాడు గ్రామంతో పాటుగా మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహానికి వినతి అందించి నిరసన వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పరిపాలన అందిస్తుందని , లగచర్ల గిరిజన, దళిత రైతుల పై అక్రమంగా కేసులు పెట్టి, రైతన్నలకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తున్నామని తెలిపారు.. కార్యమంలో..మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తమది వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మండల నాయకులు వెంకటరెడ్డి, మైబల్లి, సత్యం, శేషు, నరేష్, రామ కోటిరెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి, అంకిరెడ్డి, పోతంశెట్టి శ్రీనివాసరావు, బాబు, డాక్టర్ మోహన్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# దేశంలో భవిష్యత్తు ఇక కమ్యూనిస్టులదే

చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, ప్రజలు తిరుగుబాటు చేసి కమ్యూనిస్టులను అధికారంలోకి తీసుకువచ్చిన చరిత్ర ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌లు అన్నారు. సిపిఎం జిల్లా మూడో మహాసభల సందర్భంగా మంగళవారం స్థానిక ఎస్.ఎం.రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముగింపు వేడుకలకు వారు పాల్గొని ప్రసంగించారు. శ్రీలంక, నేపాల్ దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారని, ఫ్రాన్స్ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పెద్ద పార్టీగా కమ్యూనిస్టు పార్టీ అవతరించిందన్నారు. జర్మనీ స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కమ్యూనిస్టులే గెలిచారన్నారు. అమెరికా సమీప దేశాలైన వెనిజులా, అర్జెంటీనా లాంటి దేశాల్లో సైతం కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారన్నారు. ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయిస్తూ తమ సంక్షేమాన్ని ఇతర దేశాలపై రుద్దుతూ పూట గడుపుతుందన్నారు. దాన్ని అంటగడుతున్న భారత్ అమెరికా కను సన్నల్లో కొనసాగిస్తుందని దేవుడి పేరుతో రాజకీయాలు చేసి అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేసి ప్రారంభించినా ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో అక్కడి ప్రజలు బిజెపిని ఓడించారన్నారు. బిజెపి అనుసరిస్తున్న విభజన రాజకీయాలను రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, రానున్న రోజుల్లో కమ్యూనిస్టులు చేపట్టే ఉద్యమాలకు ప్రజా ఆదరణ పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఒక్క ఫ్రీ బస్సు తప్పా మిగతా ఏ ఒక్క గ్యారంటీని అమలు చేయలేకపోయిందన్నారు. ప్రతి మహిళకు రూ.2500, పెళ్లి కానుక ఇతర సంక్షేమ పథకాల ఊసే లేకుండా పోయిందన్నారు. ఈ మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ తదితరులున్నారు.



# కాంగ్రెస్ నిరంకుశ పాలన సాగుతుంది

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థార్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించి కాంగ్రెస్ నిరంకుశ పాలన సాగిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ వలిగొండ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి వినూత్న రీతిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నిరంకుశ పాలన సాగిస్తుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, చిన్నం బాలరాజు, యాట యోగానందం, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, అల్మాసిపేట కృష్ణ, కౌన్సిలర్ తాడూరి పరమేష్, గుండెబోయిన వెంకటేశం, తోర్పునూరి నర్సింహా, కొత్త పర్వతాలు, ముప్పిడి శ్రీనివాస్, ఊడుగు మల్లేశం, తూర్పుంటి యాదయ్య, మాజీ సర్పంచులు సుర్వి మల్లేశం, కానుగు బాలరాజు, వెల్వర్తి యాదగిరి, బత్తుల సింహాచలం, అతాహార్‌పాషా, చాంద్‌పాషా, గంజి లింగేష్, చెవ్వగోని మహేష్, జానీ తదితరులున్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు

## బ్యాంకు మేనేజర్ హర్షవర్ధన్‌రెడ్డి

చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశాల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పలు బ్రాంచీలను ఏర్పాటు చేసి ఎన్నో బ్యాంకింగ్ సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇక నుంచి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుగా మారిందని, సేవలు యధా విధిగా కొనసాగుతాయని దండుమల్కాపురం గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ కె.హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక బ్రాంచీలు ఉన్న బ్యాంక్‌గా మారనుందన్నారు. కేంద్ర ప్రభుత ్వం గ్రామీణ బ్యాంకులను అనుసందానం చేసి ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంకుగా ఉండేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఖాతాలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాలు కలిపి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు చేసే సమయంలో మన బ్యాంకు సేవలు ఈ నెల 28 నుంచి 31 వరకు పూర్తిగా ఆగిపోనున్నాయన్నారు. నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ యూపిఐ లావాదేవీలు అయిన ఫోన్‌పే, గుగుల్ పే ఇంకా కొన్ని సేవలు పూర్తిగా పనిచేయవన్నారు. బా ్యంకు ఖాతాదారులు ముందుగా గమనించి ఈ నెల 27 లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ కార్యకలాపాలను నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. బ్యాంకు సేవలు తిరిగి జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకుగా అన్ని రకాల సేవలు యధా విధిగా ఖాతాదారులకు అందించడం జరుగుతుందని బ్యాంకు మేనేజర్ హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు.

# ఇందిరా పార్కు జిఎంపిఎస్ ధర్నాను జయప్రదం చేయండి

చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గొల్ల కురుమలకు రూ.2 లక్షల చొప్పున గదును జమ చేసి రెండో విడత గొర్ల పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 19న జిఎంపిఎస్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద చేపట్టిన ధర్నాకు గొల్ల, కురుమలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఇఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. మంగళవారం ఆయన చౌటుప్పల్‌లో నిర్వహించిన జిఎంపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో తగు న్యాయం చేస్తామని చెప్పి నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సదర్ సమే ్మళనం పేరుతో రూ.కోట్లు ఖర్చు చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసు ్తందన్నారు. అధిక సంఖ్యలో పెంపకం దారులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్, జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహా, జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహా, ఉపాధ్యక్షులు కల్లూరి నాగేష్, బద్దుల వెంకటేశం, చేగూరి నర్సింహా, బుగ్గ చంద్రమౌళి, గడగోటి

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేసిన బీఆర్ఎస్ నాయకులు

మాడుగులపల్లి,డిసెంబర్ 17ప్రభాతవార్త :

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్బందించి, రైతన్నల చేతులకు బేడీలు వేసినఈ కాంగ్రెస్ నిరంకుశ అమానవీయ, అణచివేత విధానాలకు నిరసనగా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం మిర్యాలగూడ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి సాగర్ రోడ్డు నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావువినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన విజయ సింహరెడ్డి,(బిఆర్ఎస్ )పార్టీ మాడుగులపల్లి మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మాడుగులపల్లి మండల నాయకులు, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జెర్రి పోతుల రాములు గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు.






# అయ్యప్ప స్వామి సన్నాదానంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా మంగళవారం మునుకుంట్ల చంద్రశేఖర్‌గౌడ్ కుమారులైన సాయికృష్ణగౌడ్-శ్రీజా దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, సవ్వోజు మల్లేశం, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, పాశం భరత్, పబ్బు శ్రీకాంత్, మలిగె రవి, పొల్దాదాస్ రాజు, ఉష్కాగుల శ్రీశైలం, దేశగోని రాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, మోహన్ కృష్ణ, మాదగోని స్వామి, అందోజు సన్నిద్‌చారి, హర్ష, మణికంఠ తదితరులున్నారు.

# ముంబాయి ఐఐటికి వెళ్లిన ట్రినిటీ పాఠశాల విద్యార్థులు

చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ పాఠశాలు చెందిన 8 మంది విద్యార్థినీ విద్యార్థులు ముంబాయిలోని ఐఐటిలో నిర్వాహణలో అలట్ ల్యాబ్స్‌లో నిర్వహిస్తున్న యంగ్ ఇనో ్నవెటర్స్ జాతీయ స్థాయిలో నిర్వహించే ఉత్సవాలకు పాల్గొనేందుకు మంగవారం వెళ్లినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, డైరెక్టర్ కెవిబి.కృష్ణారావులు తెలిపారు. బాంబే ఐఐటి నందు డిసెంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో ఎ1, రోబిట్స్‌లో వారి సామర్థ్యాలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందిని లక్ష్మణ్, రజిని, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# ఉపాధి పనులపై సామాజిక తతనిఖీ ప్రజావేదిక

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 17, ప్రభాతవార్త:

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో ని గ్రామాల్లో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో లావణ్య మంగళ ారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 2023 నుంచి మార్చి2024 వరకు మండలంలోని11 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు ఈనెల 8 నుంచి 18 వరకు తనఖీ నిర్వహించారని తెలిపారు . అందుకు సంబంధిం చిన తుది నివేదిక బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో సమర్పించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ఉపాధి హామీ కూలీలు సమావేశానికి హాజరుకావాలని ప్రకటనలో కోరారు .

## లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

### అంబేద్కర్ విగ్రహానికి వినతి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 17 (ప్రభాతవార్త :*

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి జైల్లో నిర్బంధించి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను,రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళ వారం పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని, ఇప్పటికే రైతులను అన్ని విధాల మోసం చేశారని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు



## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

*గుండాల, డిసెంబర్ 17 (ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో వెల్మజాల గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై నిరసిస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్ ,మాజీ జెడ్పిటిసి గడ్డమీద పాండరి, మండడి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు .రైతులకు బేడీలు వేసికోర్టుకు పంపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తగిన సమయంలో ప్రజలు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు . ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘీ బాలక్రిష్ణ ,కొండపల్లి మొగులాల్ ,బాల కొమురయ్య, అన్నేపర్తి బిక్షం, గడ్డమీది మహోదయ,అట్ల రంజిత్ రెడ్డి, నవీన్ ,సిద్దులు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలి

*అడ్డగూడూరు, డిసెంబర్ 17 (ప్రభాత వార్త:*

లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మాట్లాడుతూ లగచ ర్ల రైతులపై అక్రమ కేసు బనాయించి అంబేద్కర్ కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కల్పించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అల్లుడి కోసమే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు సహకరిస్తున్నారని ఆరోపించారు. భూములు కోల్పోతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు వారి భూములను కాపాడేందుకు నిరసన తెలిపితే అక్రమ కేసులతో జైల్లో నిర్బంధించారన్నారు. చాతి నొప్పి వచ్చిన రైతు చేతికి బేడీలు వేసి నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లడం దారుణమన్నారు. తెలంగాణ రైతులు దేశద్రోహులా అని ఆయన ప్రశ్నించారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి చేగోని సత్యం గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, భారాసా నాయకులు పూలపల్లి జనార్దన్ రెడ్డి, కుకునూరి వెంకటరెడ్డి, కన్నబోయిన ఏలంధర్, గూడెపు పరమేష్, చిత్తలూరి నరేష్, వెంపాల నర్సి రెడ్డి, గజ్జెలి రవి, మందుల కిరణ్, గూడవు నరేష్, పయ్యావుల రమేష్, బాలెంల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు ముస్లిం సోదరులు అన్నదానం:

*ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 17 (ప్రభాతవార్త:*

ఏ మతమైనా అందరూ ఒకటే అని,కులమతాలకు అతీతంగా ముస్లిం యువకులు అయ్యప్ప స్వాములకు తమ భక్తిని చాటుకున్నారు.మంగళవారం మండలంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో ముస్లిం సోదరులు అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి ఐక్యతకు చిహ్నంగా నిలిచారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప ఆలయంలో ముస్లిం సోదరులు అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసి మత సామరస్యాన్ని చాటి అందరికీ ఆదర్శంగా నిల్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రమేష్ స్వామి, పాండు స్వామి, సత్యనారాయణ స్వామి,గణేష్ స్వామి,వెంకన్న స్వామి, అంజయ్య స్వామి, అనిల్ స్వామి, వినయ్ స్వామి, మచ్చి స్వామి,ముస్లిం సోదరులు అజీమ్,అఫ్జల్, జమాల్, జాంగిర్, షానూర్, అడ్డు వసీం, షానూర్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



## మహా పడిపూజను విజయవంతం చేయాలి

*బీబీనగర్ డిసెంబర్ 17, (ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు పరిధిలోగల ఏకే లాన్స్ కన్వెన్షన్ హాల్లో బుధవారం జరిగే శ్రీ అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మహా పడిపూజలు విజయవంతం చేయాలని గురు స్వామి రంగ సుదర్శన్ గౌడ్ కోరారు. ఉదయం 7 గంటలకు అంబారిపై స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి తొమ్మిది గంటలకు పదునెట్టాంబడి మహా పడిపూజ గురు స్వాముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు అయ్యప్ప స్వాములు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం:

*ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 17 (ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని సింగారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతి పత్రం పత్రం సమర్పించారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని



వెంటనే విడుదల చేసి,రేవంత్ రెడ్డి సర్కార్ ని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ,సెక్రటరీజనరల్ పంజాల వెంకటేష్ గౌడ్ ,మాజీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ ,ప్రధాన కార్యదర్శులు గజ్జెల్లి శంకర్, అబ్బ సాయిలు, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, టిఆర్ఎస్వీ అధ్యక్షులు చుంచు నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్, మాజీ సర్పంచులు కోల సత్తయ్య గౌడ్, కొడిమాల యాదగిరి గౌడ్, పెండెం పురుషోత్తం, మండల నాయకులు సోలిపురం రామ్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సైదులు, స్వామి, సింగారం గ్రామ నాయకులు శ్రీహరి, లక్ష్మీనారాయణ, మల్లేష్ గౌడ్, కృష్ణారెడ్డి, యాదగిరి, సిద్ధులు, అంజయ్య ,ప్రవీణ్ రెడ్డి, పరశురాములు, మైసయ్య, ఎండి రషీద్ పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ:

*ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 17 (ప్రభాతవార్త:*

మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద 2023 నుంచి 20204 ఆర్థిక సంవత్సరం వరకు కూలీల ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేయడానికి స్టేట్ రిసోర్స్ పర్సన్ గంగరాజు ఆధ్వర్యంలో తనిఖీ బృందం వచ్చినట్లు ఎంపీడీవో రాములు నాయక్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఖర్చు చేసిన మూడు కోట్ల 36 లక్షలకు సంబంధించిన రికార్డులను తనిఖీ బృందానికి ఇవ్వాలని అన్నారు. వివిధ గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది,ఆడిట్ బృందానికి ఖర్చుల రికార్డులు పూర్తిస్థాయిలో అప్పగించడం జరుగుతుందన్నారు. అనంతరం మండలంలోని గ్రామాలలో ఆడి బృందం నేటి నుండి గ్రామాల్లో తనిఖీ చేసి రికార్డులను సరిచూడడం అవకతవకలను గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి ఎంపీవో ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, తనిఖీ బృందం, ఎఫ్ ఏ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి

### డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 17 (ప్రభాతవార్త :*

తమిళనాడుకు చెందిన నోబుల్ ఎడ్యుకేషనల్ సెంటర్ ఆధ్వర్యంలో 202425 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆర్ట్, క్రాఫ్ట్ కాంపిటేషన్ నిర్వహించారు.ఈ పోటీలో పట్టణానికి చెందిన జీనియస్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి మెమొంటోలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం జీనియస్ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్ లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులను పోటీ పరీక్షల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు.ఇలాంటి పోటీలలో పాల్గొని విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.అనంతరం పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు మెమెంటోలతోపాటు మెడల్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి స్వర్ణలత,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆలేరులో రెవెన్యూ డివిజన్ కేంద్ర ఏర్పాటు చేయాలి

## ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల య్య

## తీరనున్న నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం

*భువనగిరి, డిసెంబరు 17 ప్రభాతవార్త*

ప్రజల పరిపాలన సౌలభ్యం ఆలేరు మండల కేంద్రంగా డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభుత్వం దృష్టి తీసుకుపోయారు మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే నియోజకవర్గం పరిధిలోని ఎనిమిది మండలాల పరిధిలో గల రైతులకు మెరుగైన సేవల అందించడంతోపాటు ప్రజలకు అందుబాటులో రెవిన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరినట్లు అవుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు .రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామం కేంద్రంగా ప్రత్యేక మండలం గా ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన సేవలు పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ రఘునాధపురం గ్రామ కేంద్రంగా మండలంగా ఏర్పాటు చేయాలని కొన్ని సంవత్సరాలుగా



ఇక్కడి ప్రజా ప్రతినిధులు పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని ,ప్రజాపాలనలో భాగంగా ఆలేరు మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామ కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీ సాక్షిగా రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించారు.

# లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

### -బిఅర్ఎస్ అధ్వర్యంలో నిరసన ర్యాలీ..అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

### -మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

కొండగల్ నియోజవర్గం లగచర్ల రైతులపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. లగచర్ల రైతులపై బనాయించిన అక్రమ కేసులను నిరసిస్తూ బారాస కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఅర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ప్లేకార్డులతో నిరసన ర్యాలీ చేపట్టి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ కొడంగల్‌లో ఫార్మాసిటీ ఏర్పాటు కొరకు రైతుల భూములనుఅక్రమంగా లాక్కునే ప్రయత్నంలో భాగంగా వ్యతిరేకించిన రైతులపై అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలు గురి చేయడంతో పాటుజైళ్లలో నిర్బంధించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ది కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్‌దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, మాజీ ఎఎంసి చైర్మన్లు చిట్టిబాబునాయక్, బైరం సంపత్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పాలుట్ల బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్‌ఖాన్, 1వ వార్డు ఇంచార్జి పూనాటిలక్ష్మినారాయణ, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, జేరిపోతుల రాములుగౌడ్, ఎండి షోయబ్, గుడిసె దుర్గాప్రసాద్, ఇస్మాయిల్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల ఫెన్సింగ్ కూల్చివేత

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమించి చేపట్టిన ఫెన్సింగ్, ఇతర అక్రమ నిర్మాణాలను మంగళవారం మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, అర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణల పర్యవేక్షణల అధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు. అయితే ప్రభుత్వ భూమి సర్వే నెం: 626లో ప్రభుత్వ భూమి సుమారు మూడు గజాల మేర మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ బంధువులు అక్రమించి వేసిన పెన్సింగ్ నిర్మించారు. ఇదే సర్వేనెంబర్‌లో అక్రమ కట్టడాల నిర్మాణ పిల్లర్లను కూల్చివేశారు. కూల్చివేతల వద్దకు వచ్చిన మున్సిపల్ చైర్మన్ తమ బంధువులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఫెన్సింగ్‌ను కూల్చి వేయడం సరైంది కాదన్నారు.అధికారులు ముందస్తు సమాచారం ఇస్తే తామే ఫెన్సింగ్‌ను తొలగించి హద్దులు పెట్టుకునే వారమని రెవిన్యూ అధికారులు నేరుగా వచ్చి కూల్చివేస్తారని చెప్పారు. ఇదే విషయమై తహశీల్దార్ హరిబాబు మాట్లాడుతూ పట్టణంలోని అద్దంకి-నార్కట్‌పల్లి హైవేకు అనుకొని ఉన్న సర్వే నెంబర్ 626 ప్రభుత్వ భూమిలో సుమారు 13.12 ఎకరాలు ఉండగా అక్రమణకు గురైనట్లు గుర్తించి కూల్చివేతల ప్రక్రియ చేపట్టి బోర్డులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కూల్చివేతలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ పరిశీలించారు.



# చెస్ క్రీడాకారుల బ్రోచర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే బిఎల్అర్

### -ఈనెల 22 నుండి జిల్లాస్థాయి చెస్ క్రీడా పోటీలు..

*మిర్యాలగూడ, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

డైమండ్ చెస్ అకాడమీ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ అధ్వర్యంలో నల్లగొండ జిల్లాస్థాయి చెస్ క్రీడల బ్రోచర్‌ను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెస్ క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం నిర్వహకులు మాశెట్టి శ్రీనివాస్(డైమండ్), చెస్ క్రీడాకారిణి దివ్యలు మాట్లాడుతూ జిల్లాస్థాయి అండర్-19 చెస్ పోటీలు ఈనెల 22న పట్టణంలోని ఐఎంఎ భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెస్ క్రీడాకారులు రూ.200లు ఎంట్రీఫీజు చెల్లించి తమ పేర్లునమోదు చేసుకోవాలన్నారు. చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాల కొరకు సెల్: 9246137777ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, కోల సైదులు, లయన్స్‌క్లబ్ అఫ్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు లింగయ్య, వేణుగోపాలచార్యులు,సింగు రాంబాబు, రాంరెడ్డి, ఐ టెక్నీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు మెరుగైన సేవలు అందించాలి

### డాక్టర్లు, సిబ్బంది పెట్టిన సెలవులపై కలెక్టర్ ఆగ్రహం

*రామన్నపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బంది సెలవులపై వెళ్లిపోయిన తీరును గమనించి వారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవు పెట్టిన పత్రాలు నర్సులు వద్ద ఉండడం పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. డి సి హెచ్ ఎస్ తో మాట్లాడి వారిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు మంచినీటి సౌకర్యాలు కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని, అలాగే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు



# బ్రాహ్మణ వెల్లములలో వెల్నెస్ కేంద్ర ఏర్పాటు కోసం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసిన కేంద్రం ప్రతినిధి లు రాజేందర్

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 17*

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత గ్రామమైన బ్రాహ్మణ వెల్లేములలో ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బ్రాహ్మణ వెల్లేముల బాలెన్సింగ్ రిజర్వాయర్ ను ప్రారంభించిన విషయం తెలిసిందే. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రాహ్మణ వెల్లెములను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే తన కలల ప్రాజెక్టు బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్ను ప్రారంభించడం జరిగింది . బ్రాహ్మణ వెల్లంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తో పాటు ,బ్రాహ్మ ణ వెల్లెములను పర్యాటకంగా, అలాగే ఇతర అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బ్రాహ్మణ వెల్లెములలో ఒక వెల్నెస్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారు. రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వెల్ నెస్ కేంద్రం ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసి వెల్నెస్ కేంద్రం ఏర్పాటు పై చర్చించారు. బ్రాహ్మణ వెల్లెముల వద్ద నీటిపారుదల సౌకర్యం కలిగి ఉండడం, నల్గొండకు కేవలం 20 నిమిషాల ప్రయాణ వ్యవధిలో ఉండడం, హైదరాబాద్ కు దగ్గరగా ఉండడం, అంతేకాక హెలిప్యాడ్,బిటి రహదారులు కలిగి ఉండడం, ప్రాజెక్టును సందర్శించేందుకు సెలవు దినాల్లో నల్గొండ ఇతర చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎక్కువమంది సందర్శకులు వచ్చే అవకాశం ఉందని, అందువలన ఇక్కడ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాలుగా అనుగుణంగా ఉందని, ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వం తరఫున ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ వెల్నెస్ కేంద్రం ప్రతినిధులకు తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి ,ఉన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్, సూర్యాపేట రూరల్,

అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364